ANDHRA JYOTI, VIJAYAWADA. Regd No. H 543 ఉదయం

TELEPHONE : 4342

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 288 విజయవాడ, ఏప్రిల్ 21, 1969 సోమవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	ఉ.పై.	ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్రజ్యోతి, బో.నెం. 334 విజయవాడ-2.

చంద్రగాముల విన్యాసాలు

హ్యూస్టన్, ఏప్రిల్ 20— అమెరికా నిన్న చంద్రమండలం మీద నడక సాగించడంలో దాదాపు రెండున్నర గంటలపాటు క్షణపూర్వకమైన విన్యాసాలు జరిపింది.

జులై లో జరగనున్న అపోలో ప్రయోగం సందర్భంలో ఏర్పాటైన ఈ విన్యాసాలు జటుప్రదమైనవని రోదసీ పరిశోధన సంస్థ అధికారులు చెప్పారు.

నెయిల్ ఆర్మస్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్‌లు చంద్రమండలం దుస్తులు ధరించారు.

ఆర్మస్ట్రాంగ్ చంద్రమండలం పొరకు కమాండర్ గా వుంటాడు. అతడు చంద్రమండలంమీద దిగి, నడవగల తొలి మానవుడు కాదన్నారు. అతడు నిన్న పెద్దు విన్యాసాలు నిర్వహించాడు.

"ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం తప్ప మార్గాంతరం లేదు"

రక్షణలు అమలు జరగగలవనే విశ్వాసం తనకు లేదని శ్రీ చెన్నారెడ్డి స్పష్టీకరణ

రాష్ట్ర విభజన ఉభయ ప్రాంతాలకు నష్టమేనని విద్యామంత్రి పి.వి. నరసింహారావు హెచ్చరిక

ప్రాంతీయ కాంగ్రెసు సమావేశంలో ఉద్రిక్త వాతావరణంలో తీవ్ర చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 20—

ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యేక తెలంగాణాతప్ప మార్గాంతరం లేదని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, రక్షణలు సక్రమంగా అమలు జరుగుతాయన్న విశ్వాసం తనకులేదని ఆయన ప్రకటించారు.

రాష్ట్ర విభజన సముచితం కాదని విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

నేడు జరిగిన ప్రాంతీయ కాంగ్రెసు కమిటీ సర్వసభ్యసమావేశంలో ప్రసంగిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి "మీరు ఏమిచేసినప్పటికి నాకు అభ్యంతరం లేదు. అయితే ఆలస్యం చేస్తూ సమస్యను పెడదారిని పట్టించే ప్రయత్నాలు చేయకండి. కాలహరణమతిని నిర్మాయంకొని మాత్రం నిష్కారం పెట్టకండి" అని హెచ్చరించారు.

తెలంగాణా రక్షణలు అమలు జరిగే అవకాశం పుందన్న నమ్మకం తమకు లేదని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యేక తెలంగాణా తప్ప మరొక మార్గం కనుపించడం లేదని. పుంటే ఎవరియినా చూపవచ్చునని ఆయన అన్నారు.

ఆంతరముందు రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ అన్యాయం జరిగినమాట నిజమేనని అంగీకరించారు. అయితే రాష్ట్రవిచ్ఛిత్తి వి కోడుకో వలసినంత విస్ఫుహ కలిగించే అన్యాయాలు జరగలేదని వాదించారు.

గందరగోళం

శ్రీ నరసింహారావు ప్రసంగించడానికి నిలువు పద్యాలు అర్థంతరం చెప్పడంతోపటే కొంతగందరగోళం జరిగింది.

"నాయకత్వం బెదరింపులకు ప్రజలు భయపడే రోజులు పోయాయి"

"నాకు మెజారిటీ పుంది. నాకు పార్టీ బలం పుంది, నాకు పోలీసు దళం పుంది. కదర్దార్ అంటే ప్రజలు భయపడే రోజులు గతించాయి. శ్రీ సంజీవయ్య చెప్పినట్టు ముఖ్యమంత్రి అసెంబ్లీ నాలుగు గోడల మధ్య కూర్చుని పాలన సాగించలేదు. ప్రజా మన్ననలు పొందాలి" అని డాక్టర్ చెన్నారెడ్డి హెచ్చరించారు.

"ఏరో రెడ్డికు అన్యాయం జరుగుతుంది అని అలాఇలా చౌకబారు కబుర్లు చెప్పి సమస్యను పెడమార్గం ఎటించే అలా చదలు మానివేయాలి" అని ఆయన అన్నారు.

అర్థంలేని మాట

నాయకులు చెనుకపుండి నడిపిస్తున్నారనుకోడం అర్థంలేని మాట. ఈ ఉద్యమానికిముందుప్రజలుఖరాజకీయ నాయకులెవరూ లేరనిపించడం అర్థంలేనిమాట. నిజంగానే ప్రజలు నాయకులే ముందువుండే అసలు ఉద్యమం వచ్చేది కాదేమోనన్న అభిప్రాయాన్ని డాక్టర్ చెన్నారెడ్డి వెలిబుచ్చారు.

ప్రజాఉద్యమం

ఈ ఉద్యమం ప్రజా ఉద్యమం. హృదయాలలో చెలరేగుతున్న ఆందోళనను అణచుకోలేక స్వయంతెగించి ఎట్టి త్యాగానికయినా వెనుదీయక ప్రజలు ముందుకు వచ్చిన ఉద్యమం గ్రామ గ్రామంలో ప్రతి ఇంటి ఈ ఉద్యమం భావాలు కనిపిస్తాయి.

ఎప్పుడూ ఉద్యమంలో విద్యార్థులే ముందుంటారు స్వాతంత్ర్యోద్యమంలో విద్యార్థులు అత్యంతప్రధాన పాత్ర వహించారు. చదువులు వదిలివేసి స్వాతంత్ర్యోద్యమంలో కిదూకిన శ్రీ సంజీవరెడ్డి నేడు స్వీకరించగలిగిన విశ్వాసాన్ని అరించడంలేదా అంటూ ఆయన ప్రశ్నించారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఇంకా ఇలాఅన్నారు: "రాష్ట్రంలో వి అందోళనను చిన్నదిగా భావిస్తే మనలను మనం మోసంచేసుకోవడం అవుతుంది. ఎన్ని అన్యాయాలు జరిగినా ఆంధ్రప్రదేశ్ పదిలంగా వుంటేచాలు అనుకోవడం పొరపాటు. డాక్టర్‌గా నేను చెప్పేది ఒక్కటే: హృదయం వ్యాకోచిస్తే (ఎన్లార్జ్‌డ్ హార్ట్) మనిషికి ప్రమాదమన్న మాట మరచిపోగూడదు.

అంతెల సమస్య కాదు

"అంతెలో వికిపెళ్ళవద్దు. ఇది అంతెల సమస్యకాదు. తెలంగాణావాటికి అన్యాయం జరిగిందన్నభావం తెలంగాణా ప్రతిగ్రామంలో ప్రతిమనిషి హృదయంలోను పాదుకొపోయింది అసహ్యాత పేరుకొనిపోయింది.

కాంగ్రెస్ సంస్థపైన ఒకబాధ్యత వుంది. ముల్కీలు కావివాదు ఎంతమందివున్నారన్న విషయం ప్రధాన సమస్యకాదు.

తెలంగాణాలోని నాన్‌ముల్కీలు ఒక శాతం మాత్రమే కనుక వదిలిపోవడం ఒక శాతం మాత్రమే వుంటుందనుకోవడం పొరపాటు.

నిజం చెప్పాలంటే 1956లో ఒప్పందం చేసుకున్న ఆంధ్ర నాయకులు మేము ఏమి చ్రావినా కళ్ళుమూసుకుని సంతకాలు చేయడానికి సిద్ధపడ్డారు.

ఇప్పుడు అడిపిస్తున్నది — అదంతా తమాషాగా జరిగిందా అని, ఈ 12 ఏళ్ళుగా జరిగిన అన్యాయాలను ముందే వూహించుకొనగలిగివుంటే మరికొన్ని వరతులు పెట్టే వాళ్ళమేమో!

అప్పటి ఒప్పందం అన్ని విధాలా పూర్తిగా తుడిచిపెట్టుకు పోయింది.

తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణా మిగులు నిధులు ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు అయినాయన్న విషయం ఎవరు కాదనలేరు.

అయిన దూడా ఆర్థిక మంత్రిగా కొన్నాళ్ళు పని చేశాను కదా ఏమి చేశారని కొన్ని పథకాలు ఆ పెద్ద మనిషి చెప్పినట్టు విన్నాను, ఆర్థిక మంత్రిగా వుండి నేను చేసిన రహస్యాలు మొత్తం బయట పెడితే క్యాబినెట్ రహస్యాలను బయటపెట్టిన వాడినవుతానన్న సంకటం వుంది, అయినా ఒక విషయం చెప్పాలి. ఆ రోజులలో పాకిస్తాన్‌తో సమరంగా యుద్ధం జరుగుతున్న తరుణంలో తెలంగాణాలోని కణాలాల అభివృద్ధికి 30 లక్షలు కేటాయిస్తే అమలుజరగలేదు.

ఎప్పటికప్పుడు తెలంగాణా అభివృద్ధి గురించి సమీక్ష జరగాలనడం పొరబాటు. 1961 లో ప్రకటితమైన శ్వేతపత్రం మాట ఏమిటి? అది పమీక్షకాదా? అనాటికే తెలంగాణాలో ఎందరో నాన్‌ముల్కీలున్నారన్న విషయం గుర్తించలేదా? రక్షణలను సక్రమంగా అమలుజరిపించడానికి ప్రత్యేకంగా ఒక కార్యదర్శిని నియమించాలని ఏనాడో కోరాము. నియమించారా?

ఈ రోజు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలో ఉద్యోగాలకోసం 60 వేల మంది రిజిస్టరు చేసుకొనివున్నారు. అవిషయంతెలియదా?

ఢిల్లీ చర్చలు

మొన్న మేము ఢిల్లీ వెళ్ళం ప్రధాని పిలిపించారు కనుక వెళ్ళాము. చెప్పవలసిన విషయాలు చెప్పాం.

ప్రధాని గౌరవానికి ఆమె ప్రకటనకు ముడిపెట్టడం సబబుకాదు. ఆ ప్రకటన మనుములను తృప్తి పరచలేదు.

తెలంగాణా మిగులు నిధులను ఎందుకు తేల్చరు? ఎక్కువ సంఖ్య వస్తే ఆంధ్రలో పోటీ ఉద్యమం బయలు దేరుతుందన్న భయమా? ఒక జడ్జి చెప్పినంతమాత్రాన పోటీ ఉద్యమం రాదన్న భయం హామీ ఏదైనా వుందా?

వాంచూ కమిషన్ నియామకంలో అర్థమేమిటి?

ఉద్యోగాల విషయంలో, ముల్కీ నిబంధనల విషయంలో ఒకవైపు సుప్రీం కోర్టు వుండగా రాజ్యాంగాన్ని సవరించకుండా ఉద్యోగాల విషయం పరిశీలనకు మళ్ళీ వాంచూ కమిషన్ నియమించడంలో అర్థమేమిటి? దాన సమస్యకు పాధించవలసిన సందర్భంలో అడ్డని తీర్పు చెప్పవలసిన సందర్భంలో ఎంతవరకుహేతుబద్ధంగావుంటుంది?

తెలంగాణా కాంగ్రెస్ కమిటీ

తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెస్ కమిటీ వుండాలని అనాడు మేము అంటే ఒప్పుకొన్నారు. అయితే తెలంగాణా పి. వి. నరసింగరావుద్వారా ఒక తీర్మానం ప్రతిపాదించి, తెలంగాణా పి. సి. సి. ని రద్దుచేశారు. తత్ఫలితంగా తెలంగాణా రాజకీయ నాయకత్వం తుడిచిపోవడానికి మార్గం నిర్మాణమైంది. ప్రతి విషయంలోను పైనుంచి జోక్యం చేసుకొనడంతో తెలంగాణాలో నాయకత్వం తుడిచిపోయింది.

ప్రతిపక్షాలు

దూరంగావుండి ఏదేదో మాట్లాడిన ప్రతిపక్షాలవారు ఇక్కడికి వచ్చి సమస్యను పరిశీలించిన తరువాత తమ అభిప్రాయాలను మార్చుకున్నారు.

కమ్యూనిస్టులు మార్గం మార్చుకోలేదు. ఈ ఉద్యమాన్ని భూస్వాములు నడిపిస్తున్నారని వాదు అంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో కలతలు తెచ్చి కాంగ్రెసును బలహీనపరచడ మన్నది వారి ఉద్దేశమని అందరు గ్రహించాలి.

సికిందరాబాద్ కాల్పుల గురించి వివరణ

సికిందరాబాద్‌లో కమ్యూనిస్టుల పథకం ఎందుకు అనుమతించారు? హాలులో 20మంది కూర్చుని బయటకు మైకులుపెట్టి ఆందోళన కారులను దుర్భాషలాడితే ప్రజలు సహిస్తారా? అనాడు సికిందరాబాద్‌లో అందుకే కాల్పులు జరిగాయి.

తెలంగాణా ఉద్యోగులలో విశ్వాస సంబంధమైన సంక్షోభం

ఈ నాడు తెలంగాణా ఉద్యోగులలో విశ్వాస సంబంధమైన సంక్షోభం ఏర్పడింది ఢిల్లీలో కూర్చుని ఆంధ్ర ఎన్. జి.ఓ.ల అధ్యక్షుడు ప్రాంతీయ కమిటీ అధికారులనే శంకిస్తూ ఎన్ని ప్రకటనలు చేసినప్పటికి ఏమీ పట్టనట్టు కూర్చుని, ఈనాడు ఎన్.జి.ఓ.ల అధ్యక్షుని బందించడం పరిస్థితిని మరింత విషమింప చేసింది.

ప్రజలలో ఈ నాడు నాయకత్వం పట్ల అవిశ్వాసం ఏర్పడింది. ప్రజలే ఉద్యమాన్ని నడిపిస్తున్నారు.

"ఆంధ్రుల వ్యతిరేక ఉద్యమం కాదు"

ఆంధ్ర ప్రాంతీయులకు వ్యతిరేకంగా బయలుదేరిన ఉద్యమంకాదు, అలా చిత్రించి సమస్యను పెడత్రోవ పట్టించవద్దు.

ప్రాంతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"ఇదిగో వినుసుప్పు చేతిగాక ఇల్లున్న రోజూ నరకంగా మారుస్తున్నట్టే ప్రభుత్వం వాడు ఒక పాఠశాలను జైలుగా మార్చారట."

తెలంగాణా ఉద్యోగులపై పోలీసుల లాఠీచార్జీ

సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్.ఎల్.ఎన్. చారి ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 20— మహబూబ్ నగర్ జిల్లాలో తెలంగాణా ఉద్యోగులపై పోలీసులు జరిపిన లాఠీచార్జి ని తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. ఎన్. చారి విస్తృత ప్రకటన చేశారు.

అధ్వంపేటలో 20 మంది ఉద్యోగులను పోలీసులు విరాణ్యంగా కొట్టారని, అందు మూలంగా ఉద్యోగులకు తీవ్రంగాగాయాలు తగిలాయని ఆయన ఆరోపించారు.

ఇతర ప్రాంతాలలో కూడా తెలంగాణా ఉద్యోగులపై పోలీసులు దౌర్జన్య చర్యలు జరుపుతున్నట్టు వార్తలు అందుతున్నాయని, అటువంటి చర్యలను అరికట్టకపోతే తీవ్ర పరిస్థితులు ఏర్పడతాయని ఆయన ఆ ప్రకటనలో అధికారులను హెచ్చరించారు.

ఇంగ్లీషు లెక్చరర్ రిట్ దరఖాస్తు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్వీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 20— ఒకనాటి విద్యాశాఖ డైరెక్టర్ అవినీతికర పద్ధతుల వలన తనను ఉద్యోగం నుంచి తొలగించడాన్ని ప్రశ్నిస్తూ ఒక ఇంగ్లీషు లెక్చరర్ వేసిన రిట్ దరఖాస్తును నేడు హైకోర్టు స్వీకరించుకొన్నది.

కోర్టు ప్రభుత్వానికి నోటీసు పంపింది తనను ప్రభుత్వ సర్వీసునుంచి తొలగించే ప్రయత్నాలలో విద్యాశాఖ డైరెక్టర్ తన అధికారాన్ని దుర్వినియోగ పరచుకొన్నారని; పరంగల్లు, అదిలాబాద్‌లలో కాని ఉద్యోగం చేస్తున్న రోజులలో తనను వివరితమైన రాయలకు గురిచేశారని లెక్చరర్ తన రిట్ దరఖాస్తులో పేర్కొన్నారు.

పెండ్లి విడిదిలో పమాదం

మీరట్‌లో 11 మంది దుర్మరణం

మీరట్ ఏప్రిల్ 20— ఇక్కడ వ్యాపుటిస్‌లో నేటి తెల్లవారి జామున ఒక హరిజన పెండ్లి బృందంవారు విడిదిచేసివున్న ఇంటికప్పుకూలిపోగా ఎనుగొండుమంది మరణించినట్లు అని పెండ్లికి వెళ్లి గాయపడినట్లు తెలియవచ్చింది

గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు. కొందరికి తీవ్రంగా దెబ్బలు తగిలాయి.

ప్రణాళిక ముసాయిదాకు జాతీయాభివృద్ధి మండలి స్థూలంగా ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20—

చతుర్థ ప్రణాళిక ముసాయిదాను స్థూలంగా ఆమోదించిన తర్వాత జాతీయాభివృద్ధి మండలి రెండు రోజుల సమావేశం ముగిసింది. ఈ ముసాయిదాను రేపు పార్లమెంట్‌కు సమర్పిస్తారు.

ఈ ముసాయిదాను జాతీయాభివృద్ధి మండలి ఏకగ్రీవంగా ఆమోదించలేదు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం.ఎస్. నంబూద్రిపాద్ ఈ ముసాయిదాకు తన అనమ్మతిని తెలియ చేశారు.

అయితే ఫైనాన్స్ కమిషన్ నివేదిక అందిన తరువాత చతుర్థ ప్రణాళిక ముసాయిదాను తిరిగి పరిశీలించి, పరిశీలించాలని జాతీయాభివృద్ధి మండలి నిర్ణయించింది.

అయితే ఫైనాన్స్ కమిషన్ సిఫారసులు మాత్రమేగాక, రాష్ట్రం కేంద్రంనుంచి ఎక్కువ నిధులను కోటాయించాలని పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చేసిన సూచనల దృష్ట్యా ఈ ముసాయిదా తిరిగి పరిశీలించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఫైనాన్స్ కమిషన్ తన నివేదికను వచ్చే జూలై అక్టోబరులకి సమర్పించగలదని అనుకుంటున్నారు.

అయితే చతుర్థ ప్రణాళిక ముసాయిదా పరిశీలనకు అయిదు, ఆరు నెలలు పట్టవచ్చునని ప్లానింగ్ కమిషన్ ప్రతినిధి తెలియ చేశారు.

ప్రణాళిక ముసాయిదాను జాతీయాభివృద్ధి మండలి స్థూలంగా ఆమోదించినట్టు అయిన తెలియజేశారు.

రాష్ట్రాలు ప్రణాళికకు మొత్తం పెట్టుబడి 6000 కోట్ల రూపాయలు చాలదని, తమకు కేటాయించిన పెంచాలని జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పలువురు ముఖ్యమంత్రులు కోరారు. అంతే కాకుండా తమప్రణాళికలను ముసాయిదాలో సూచించినట్టు కేంద్రం సహాయం 3500 కోట్లకు మించి ఉండాలని కూడా వారు కోరారు.

ముగింపు సమావేశంలో ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ మాట్లాడుతూ ఈరోజులో రాష్ట్రాల కోర్కెలను ఆమోదించడం సాధ్యపడదని స్పష్టం చేశారు. ప్రణాళిక అమలు జరుగుతున్న దశలో వనరుల పరిస్థితిని గురించి సమీక్షించ వచ్చునని శ్రీ మొరార్జీ దేశాయ్ సూచించారు.

రాష్ట్రాల సూచనకు శ్రీ దేశాయ్ నిరాకరణ

విధుల విషయంలో రాష్ట్రాల అదనపు అవసరాలను తీర్చడానికి చతుర్థ ప్రణాళికలో కేటాయించిన 850 కోట్ల రూపాయలు కంటె ఎక్కువ మొత్తాన్ని లోటు బడ్జెట్టు పద్ధతి ద్వారా కేంద్రం సమకూర్చాలని విన్నవి సమావేశంలో కొందరు ముఖ్యమంత్రులు చేసిన సూచనకు శ్రీ దేశాయ్ నిరాకరించారు.

ఈ విషయమై కొంత కాలంపాటు ఆర్థిక దోరణులను పరిశీలించిన తర్వాత నిర్ణయాన్ని తీసికొనడం సముచితం కాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

రెండు ప్రత్యేక పరిశీలక బృందాలు సమర్పించిన నివేదికలను కూడా జాతీయ అభివృద్ధి మండలి పరిశీలించింది. అందులో వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహకరంగా ప్రత్యేక సదుపాయాలను కల్పించడానికి సంబంధించినది ఒకటి. రెండవ నివేదిక జరుగుతనాన్ని సర్వేచేసే కమిటీ తగిన ప్రాతినిధిత్వం కల్పించడానికి సంబంధించినది. ముఖ్యమంత్రులతో కూడిన ఉపసంఘం పరిశీలనకు ఈ నివేదికలను పంపాలని సమావేశం నిర్ణయించింది.

ఇప్పటి ఆర్థిక సంవత్సర విషయంలో మార్పును ప్రవేశపెట్టడానికిగల అవకాశాలగురించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించిన వివేదికను కూడా ఈ సమావేశం చర్చించింది. ప్రస్తుత పద్ధతిలో మార్పు కూడదని జాతీయ అభివృద్ధిమండలి స్థూలంగా అంగీకరించింది.

పైకిళ్ళపై ఇద్దరు భారతీయుల ప్రపంచ యాత్ర

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20— పైకిళ్ళపై ప్రపంచ యాత్ర చేస్తున్న ఇంద్రజిత్ ముఖర్జీ, అలోక్ బెనర్జీలు తమ మొదటి మజిలీకి నిన్న ఇక్కడికి చేరారు.

మార్చి 31న వారు కలకత్తా నుంచి బయలుదేరి బందేరీ, అస్సన్‌సోల్, అలహాబాద్, ముగల్‌సరాయి, వారణాసి, కాన్పూర్, అగ్రాల మీదుగా ఇక్కడికి చేరారు.

వీరిరువురు 2. వ వేదీన ఢిల్లీనుంచి బయలుదేరుతారు. అల్వాపరేపు చేరడానికి ఓడ ఎక్కుతారు, పెహరాన్, బాగ్దాద్‌ల మీదుగా మాస్కో చేరుతారు.

నాలుగు సంవత్సరాలపాటు పైకిళ్ళపై ప్రపంచ యాత్ర జరగడంలో లక్ష 76 వేల కిలో మీటర్లు ప్రయాణం చేస్తారు.

రవీంద్ర సరోవర్ సంఘటనల పట్ల బెంగాల్ వైఖరి

ఢిల్లీలో బంగ్లా భవన్ ఎదుట మహిళల నిరసన ప్రదర్శనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20—ఏప్రిల్ అరవతేదీన కలకత్తాలో రవీంద్ర సరోవర్ స్టేడియం వద్ద జరిగిన సంఘటనలు. అనంతరం ఆ సంఘటన పట్ల బస్సు సంఘటన ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు వెయ్యిమంది స్త్రీలు నేడిక్కడ పశ్చిమబెంగాల్ ప్రభుత్వ వసతిగృహమైన "బంగ్లా భవన్" ఎదుట ప్రదర్శనలు జరిపారు.

మహిళా ప్రదర్శనలందరు బంగ్లా భవనను చెక్కగానె ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ, ఉప ముఖ్యమంత్రి జ్యోతిబసు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఆందోళన చేసిన సూచనకు శ్రీ దేశాయ్ నిరాకరించారు.

ఈ సమస్యపై కొంత కాలంపాటు ఆర్థిక దోరణులను పరిశీలించిన తర్వాత నిర్ణయాన్ని తీసికొనడం సముచితం కాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

రెండు ప్రత్యేక పరిశీలక బృందాలు సమర్పించిన నివేదికలను కూడా జాతీయ అభివృద్ధి మండలి పరిశీలించింది. అందులో వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధికి ప్రోత్సాహకరంగా ప్రత్యేక సదుపాయాలను కల్పించడానికి సంబంధించినది ఒకటి. రెండవ నివేదిక జరుగుతనాన్ని సర్వేచేసే కమిటీలో తగిన ప్రాతినిధిత్వం కల్పించడానికి సంబంధించినది. ముఖ్యమంత్రులతో కూడిన ఉపసంఘం పరిశీలనకు ఈ నివేదికలను పంపాలని సమావేశం నిర్ణయించింది.

ఇప్పటి ఆర్థిక సంవత్సర విషయంలో

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 20 —

విజయవాడలో నేటి ఉష్ణోగ్రత 98.06 డిగ్రీలు (ఫారన్ హైట్.)

హైదరాబాద్‌లో : 102.2 డిగ్రీలు.

(ప్రాగ్, ఏప్రిల్ 21— మతవాద, మరియు వ్యతిరేక శక్తులకు స్వతంత్రంగా చెకోస్లోవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ గుస్తావ్ హుసాక్ రాజకీయ పోరాటాన్ని ప్రారంభించారు.

గురు, శుక్రవారాలలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన చేసిన ప్రసంగాన్ని చెకోస్లోవాకియా వార్తా సంస్థ "టెటిక్" విన్నవించుకుల చేసింది.

1969 ఏప్రిల్ 21 సోమవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి
పంచమి: పూర్తి నక్షత్రం: రా॥ 3-58
వర్జ్యం: ఉ॥ 8-25 నుంచి 10-12 వరకు

• • •

1969 ఏప్రిల్ 22 మంగళవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర వైశాఖ శుద్ధ పంచమి
పంచమి: ఉ॥ 7-22 అర్ధరా: పూర్తి
వర్జ్యం: సా॥ 1-21 నుంచి 3-12 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

శాసనసభ్యుల లక్షణ కర్తవ్యం

రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని వినియోగించుకొనడానికి అసంతృప్తి చెందివున్న, అపఖ్యాతి పాలైవున్న రాజకీయవేత్తలు కొందరు ప్రయత్నిస్తున్నారని గుంటూరు జిల్లాకు చెందిన ఏడుగురు కాంగ్రెసువాదులు మొన్న ఒక ప్రకటన చేశారు. ఇంతటితో నైనా ఆగక, శ్రీ దామోదరం సంజీవయ్యగారి పేరెత్తి, "అబ్లివియన్"లో నుంచి (విస్మృతి గర్భంలో నుంచి) ఆయన బయటికి వచ్చింది రాష్ట్ర ప్రభుత్వంపై పేడనీళ్ళు చల్లడానికే అని కూడా వారు నిందించారు.

సంజీవయ్యగారు "అబ్లివియన్" లో పడిపోగా, ఈ ఏడుగురు సప్తఋషుల వలె ఇప్పటికీ—ఎప్పటికీ—చరిత్రలో వెలుగుతూ వుండగలరని మనం అనుకోవాలి కాబోలు!

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి విషయమై ఈ ఏడుగురు చారిత్రక పురుషులు మరింత పరుషమైన భాష వినియోగించారు. ఆయన నిరాశా నిస్పృహలతో బాధ పడుతున్నారట జరాభారంవల్ల ఆయన మానసిక పాటవం తగ్గిందట.

ఔను! ఈ ఏడుగురి ముందు బ్రహ్మయ్యగా రెంత? ఆయన గుణగణా లెంత? ఆయన మేధాశక్తి యెంత? పేరు ప్రఖ్యాతులకు వాడ సప్తఋషులు కాగా, బుద్ధి సూక్ష్మతకు కేవలం బృహస్పతులే! బుద్ధిసూక్ష్మతకు వారు బృహస్పతులు కాబట్టే, ఇంగ్లీషులో వారు చేసిన చిన్ని ప్రకటనలో స్పెల్లింగ్ తప్పులు, వేరే తప్పులు ఆ రేడు వున్నాయి!

ఏమైనా, ఈ బృహస్పతులు ఆశించిన ఫలిత మొకటి కాగా, అందుకు భిన్నమైనది వారి ప్రకటన ద్వారా సిద్ధిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ముఖ్యమంత్రి స్తోత్ర పాఠాలతో, ఆయన విమర్శకులపట్ల దూషణ తిరస్కారాలతో కూడిన వారి ప్రకటనను సత్యానికే, సభ్యతకే ఒక సవాల్‌గా భావించబట్టి కావచ్చు, గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు శాసనసభ్యులు తమ మౌనవ్రతాన్ని చాలించారు. ఇందుకు వారిని మేము మనసారా అభినందిస్తున్నాము; వారి ప్రకటనలోని హెచ్చరికలను పూర్తిగా బలపరుస్తున్నాము.

శ్రీ గద్దె వెంకట రత్తయ్యగారు ధీరోదాత్తంగా చెప్పినట్టు "ముఖ్యమంత్రి చర్యలు, వైఖరులే తెలంగాణా వేర్పాటు ధోరణులను ప్రోత్సహిస్తున్నాయి. ఉద్రేకాలను పెంచుతున్నాయి. రోజురోజుకు పరిస్థితులు క్షీణించడమే కాని, బాగుపడ్డం జరగడం లేదు" అయినా తన పదవినుంచి తప్పుకొనడానికి ముఖ్యమంత్రి విముఖత చూపుతున్నందున, "ఇంకా ఆలస్యంచేయడం క్షమార్హం కా"దని శ్రీ రత్తయ్యగారు హెచ్చరించవలసివచ్చింది.

ఉదాత్తతలో, దూరదృష్టిలో, గాంభీర్యంలో, ప్రజాసంక్షేమంపట్ల, రాష్ట్రం భవిష్యత్తుపట్ల తపనలో శ్రీ రత్తయ్యగారి ప్రకటనకు ఎంతమాత్రం తీసిపోనట్టిదే నిన్న గుంటూరునుంచే శ్రీ శనక్కాయల అంకమ్మగారు చేసిన రెండవ ప్రకటన. "రాష్ట్రం శ్రేయస్సు ముఖ్యమో, తన ముఖ్యమంత్రి పదవి ముఖ్యమో శ్రీ బ్రహ్మానందరెడ్డి తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైంది" అని శ్రీ అంకమ్మగారు నిష్కర్షగా చెప్పారు. ముఖ్యమంత్రి ఆయన తోటి మంత్రులు తెలంగాణావారి విశ్వాసాన్ని మాత్రమేకాక, మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయారని ఆయన తెగవేసి చెప్పారు ఇంతేకాదు. ఇటీవలి సంక్షోభంలో కష్టనష్టాలపాలైనవారిని పరామర్శించడానికి వారిపట్టకు వెళ్ళడం తమ కనీసధర్మమని గుర్తించలేకపోయినవారు ఏమి నాయకులని, ఎట్టి నాయకులని సూటిగా ప్రశ్నించారు కూడా.

తన హితాన్ని కోరి, రాష్ట్రం హితాన్ని కోరి చెప్పే మాటలను వినిపించుకోగల స్థితిలో ముఖ్యమంత్రి నేడు లేరన్నట్టుగా కనబడుతున్నది. ఉభయ ప్రాంతాలలోని ప్రజలు తనపట్ల, తన మంత్రివర్గంపట్ల అవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నా, ప్రజాప్రతినిధులు తన పక్షాన పున్నట్టు ఆయన చెబుతున్నారు. ఇంతేకాక, ప్రజాప్రతినిధుల అండదండలు తనకు వున్నట్టు రుజువు చేయడానికి (అంకమ్మగారు చెబుతున్నట్టు) ఆయన "దస్కతుల కార్యక్రమం"లో నిమగ్నులై వున్నారు కూడా. ఆ కార్యక్రమంలో ఒక భాగంగానే గుంటూరు జిల్లాకు చెందిన ఏడుగురు బృహస్పతుల ప్రకటన మొన్న వెలువడినట్టు భావించవచ్చునేమో!

ఈ పరిస్థితిలో శాసనసభ్యులైనవారి తక్షణ కర్తవ్యం,—బ్రహ్మయ్యగారివలె, రత్తయ్యగారివలె, అంకమ్మగారివలె ముఖ్యమంత్రిని "మీ పదవి ముఖ్యమా? రాష్ట్రం భవిష్యత్తు ముఖ్యమా?" అని సూటిగా ప్రశ్నించడం. ఈ కర్తవ్యాన్ని వారు త్వరగా పాలించగలరనే భావిస్తున్నాము.

తెలంగాణాలో ముఖ్యమంత్రి ప్రజావిశ్వాసాన్ని కోల్పోయినా, తక్కిన ఆంధ్రప్రదేశ్ ఆయన నాయకత్వాన్ని సమర్థిస్తున్నదని కేంద్రప్రభుత్వ నాయకులు భ్రమ పడుతున్నారు. వారి ఈ భ్రమ తొలగాలంటే, తెలంగాణాకు చెందిన శాసనసభ్యులందరు శ్రీయుతులు బ్రహ్మయ్య, రత్తయ్య, అంకమ్మగార్లు చేసిన ప్రకటనలను పోలినవాటిని వెంటనే చేయాలి.

ఇట్టి ప్రకటనలు చేయడానికి కొందరు శాసనసభ్యులు ముందుకు రాకపోవచ్చు. పైపెచ్చు, ముఖ్యమంత్రి నాయకత్వంపట్ల తమకు విశ్వాసం వున్నట్టు వారు ప్రకటనలు చేయవచ్చు. మొన్నటి ఏడుగురు బృహస్పతులలో అయిదుగురు శాసనసభ్యులే. వారు వ్యక్తీకరించింది స్థానిక ప్రజాభిప్రాయం కాదు. కానేరదు. ఇందుకు తార్కాణం గుంటూరు పట్టణంలోనేకాక, మొత్తం గుంటూరు జిల్లాలోనే ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా కొన్ని వారాల క్రితం విస్తృతంగా జరిగిన ప్రజాప్రదర్శనలే.

తమద్వారా శాసనసభలకు ఎన్నికైనవారు తమ భావాలను వ్యక్తీకరించవలెనని కోరడానికి ప్రజలకు హక్కు వున్నదికనుక, వారు సభలు జరిపి, సమావేశాలు జరిపి, తమ అభిప్రాయాలను, అభిలాషలను తీర్మానాలద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలి. అయితే, ఇందునిమిత్తం వారు జరిపే సభలు, సమావేశాలు చట్టబద్ధంగా జరగాలి. ప్రశాంత వాతావరణంలో జరగాలి. అప్పుడే వారి తీర్మానాలకు విలువ, అప్పుడే వాటికి సార్థక్యం.

నేటికి చివరి మాటగా మేము మరొకదాన్ని మాత్రం చెప్పగోరుతున్నాము. శ్రీ బ్రహ్మయ్యగారు చూపిన దారివెంట ఎంతమంది శాసనసభ్యులు ఎంత త్వరగా నడిస్తే అంత త్వరగా ప్రస్తుత విపత్కర పరిస్థితిలోనుంచి మన రాష్ట్రం బయట పడుతుంది, అంత నిశ్చయంగా మనరాష్ట్రం భవిష్యత్తు పదిలపడుతుంది.

డిటెన్యూలతో ఇంటర్వ్యూకు శ్రీమతి సదాలక్ష్మికి అనుమతి నిరాకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 20—ప్రజా సమితికి చెందిన డిటెన్యూలను ఇంటర్వ్యూ చేయడానికి అనుమతికై తెలంగాణా ప్రజా సమితి అధ్యక్షురాలు శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి పెట్టుకొన్న దరఖాస్తును ఎటువంటి కారణాలు చెప్పకుండానే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తోసివుచ్చారని ప్రజాసమితి కార్యాలయ కార్యదర్శి శ్రీ జగన్ మోహన్ రెడ్డి నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

పాడి పంటలు

చవిటి నేలలలో బంగారు పంటలు

అధికారులు, ప్రజలమధ్య పరస్పర సహకారం, ప్రభుత్వ శాఖల మధ్య సంపూర్ణ సమన్వయం, పట్టుదల, దీక్ష వుంటే ఎంతకష్టమైన పని అయినా, సులభంగా సాధించవచ్చునని నిరూపించారు పశ్చిమ గోదావరిజిల్లాలో మొగల్తూరు సమితిలోని పేములదీవి, తూర్పు తాళ్ళు గ్రామస్థులు.

ఇక్కడి టూములు కాలువ చివరి భాగంలోనివి, పట్టి చవిటినేలలు. గత కొన్ని సంవత్సరాల వరకు ఇవి గవర్నమెంటు పోరంబోకులు, సర్వే లోపులు. అలాంటి చవిటి నేలలు తీరాను కళకళలాడుతూ పస్యశ్యామలంగా పండుతున్నాయంటే దీని వెనుక ఎంతో కృషి వున్నది. ఈ కృషికి 1940-51లో నే నాంది జరిగింది. అప్పటి అధికారులూ కార్యకర్తలు పథకం క్రింద ఇక్కడ సుమారు 5500 ఎకరాలు ఎన్నుకొన్నారు. ఈ పోరంబోకులకు పట్టాలిచ్చి కొంతమందికి రైతులకు లీజుకివ్వబడ్డాయి. సర్వేలోపులను నిర్మూలించి నేలను చదునుచేసి, నీటికాల్వలను పారిగించి, పైపనులను అమర్చి సాగుకు వీలు కొని వచ్చే ప్రయత్నాలు కొన్ని జరిగాయి.

అసలే నిరసారం ప్రాంతం కాలువకు చివర భాగం. అందులో ఈ కాలువ నుంచి తీసిన నీటి కాలువలు వేముదీవి, తూర్పు తాళ్ళు గ్రామాలకు చివరగా వున్నాయి. ఈ ప్రాంతము యిసుక నేల అగుటవల్లను, ఎగువ భాగాలలోని ప్రాంతాలు సాగులో వున్నందున, ఇక్కడికి పుష్కలంగా నీరువచ్చేలా చేయడం చాలా యిబ్బందులతో కూడినవని. పైగా, అక్టోబరు నెలలో మొంథా తుఫాను, బెజవాడ తమ చేపలను ఎట్టే బోటులను తీసికొని పోవడానికి వీలాం గట్లు, సముద్రపు నీరు రాకుండా వేసిన అడ్డగట్లు అప్పుడప్పుడు తెగగొట్టుతుంటారు. ఈ కారణాలవల్ల ఈ ప్రాంతానికి సరిగా నీరు ఎక్కడనే అభిప్రాయం రైతులలో పాతుకొని పోయివారి ఉత్సాహం సన్నగిల్లింది ఈ వంట కాలువలలో నీరు ఎప్పుడూ ప్రవహించనందున కాలువ గట్లు పడిపోయినాయి. వీటిని బాగుచేయడంలో ఇక్కడి రైతులు ఏమీ శ్రద్ధ కనబరచలేదు. వంట కాలువలు మరమ్మత్తులో వున్నందున నీరు సరిగా వచ్చేందుకు వీలుపడేది కాదు. కాలువలో నీరు వున్నప్పుడైనా దమ్ముకు వర్షపు నీరు అవసరమనే తలంపుతో ఈ కాలువ నీటిని రైతులు ఉపయోగించు కొనడానికి ముందుకు రాలేదు.

ఇటీవల ఏర్పడిన జిలా అభివృద్ధి మండలి అధ్యక్షులు శ్రీ కలెక్టరు పి.డబ్ల్యు.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇతర అధికారులు ఈ ప్రాంతానికి తరచుగా వెళ్ళి, నీటి అవసరంలేని కాలంలో కూడా రైతులలో విశ్వాసం కలుగజేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఈ కాలువ చివరి ప్రాంతానికి కొదలసినంత నీరు వచ్చేటట్టు చేశారు, ప్రాంతీయ అభివృద్ధి పథకం క్రిందను, దుర్భిక్ష నివారణ పథకం క్రిందను మొగల్తూరు సమితి ప్రాంతంలో కొన్ని లక్షల వ్యయంతో, నీటి పారుదల, మురుగు నీరుపోయే సౌకర్యాలు, చేపల రవాణాకు వీలువడేటట్టు రహదార్లు మొదలగు అనేక పథకాలను అమలు పరుస్తున్నారు.

జిల్లా అభివృద్ధి మండలి అధ్యక్షులతో అధికారులు, అనధికారులు ప్రోత్సాహ సహకారాలతో ఇక్కడ కొన్ని చెలకలలో మొట్టమొదటిగా వంటను పండించడం ప్రారంభించి సాధించారు. ఈ విషయంస్వయంగా చూద్దామని మొన్న ఈ ప్రాంతానికి వెళ్ళాను. అక్కడి వేలంతా పన్నని తివాసీలా కన్పించింది, దగ్గరిగా వెళ్ళి ఆ వరి పొలాన్ని చూస్తే మొక్కలు విందు గట్టిదేలా వంట బట్టి వున్నాయి. "ఈ అద్భుతదురమైన మార్పుకు కారణమేమిటండీ" అని అడిగితే "ముఖ్యంగా మాకు బాలినంత నీరు వచ్చేలా

శ్రీ పిడపర్తి రామకృష్ణారావు

తీరా అధికారులు చేశారండి. మా ప్రాంతవారి ద్వారా "దెసాగ్" వరిరకం, పున్నవేలంలో తట్టుకొని ఎక్కువదిగుబడినిచ్చే వరిరకాలు సి హెచ్-45 ఎమ్ సి. ఎమ్ 1, టి. ఎన్. 1 మొదలైనవి పరవరా చేశారు. కాహానీలుదాడగారి ద్వారా ఎక్కువ బుణాలుయిప్పించారు. అధికారుండా మా పొలాలను వూడ్చివేయటమంటి ట్లు వ్యవసాయ డిమాన్స్ట్రేటరు, గ్రామసేవకులు తరచు, మా పొలాలకి వస్తూ, మాకెప్పో సంహరిస్తి, సహాయం చేస్తున్నారండి'ఈదెసాగ్'వారు చవిటి నేలలోకూడా త్వరగా నాటుగొన్నాయండి" అన్నారు. వేములదీవి రైతు శ్రీ ఉంగరాల సుబ్బారావు, ఇక్కడి సుమారు 40 ఎకరాలలో సి.హెచ్-45, ఎం సి. ఎం-1, టి. ఎన్-1 మొదలైన వరిరకాలు వంగేస్తున్నారు. ఈ 40 ఎకరాలు 38 మంది రైతుల చేతులలో వున్నదంటే ఇక్కడ చాలా సన్నకారు రైతాంగం ఎక్కువ అన్న విషయం రూఢి అవుతుంది.

వేములదీవి రైతులనుంచి సెలవు తీసుకొని దాని పక్కనవున్న తూర్పు తాళ్ళు గ్రామమునకు వెళ్ళగా అక్కడి రైతులు ఇంకా ఉత్సాహంతో కనబడ్డారు. "ఏమిటండీ - మీ ఉత్సాహానికి కారణం?" అంటే "అందు చూడ్డం లేదూ? ఈ విస్తటి వరకు ఇవి పట్టిపడిన నేలలు. ఇప్పుడు చూస్తున్నారు కదా. ఇవి ఎలా వున్నాయో" అన్నారు. "ఇవి ఎలా సాగుకి తీసికొని రాగలిగారు?" అని అడిగితే, "పుష్కలంగా నీరు. సకాలంలో బుణములు లభించాయి. మాలో పండించాలనే పట్టుదల, ఉత్సాహం కలిగాయి" అన్నారు శ్రీగుత్తుల చిన మాణిక్యం. "ఎప్పుడూ మాకు ఎకరానికి 5-6 బస్తాలకన్నా రాలనివి ఇప్పుడు 20 బస్తాలకు దోకా లేకుండా వస్తాయంటే మాకే ఆశ్చర్యంగా వుంది" అన్నారు ఆగ్రామ సర్పంచి శ్రీ కొల్లి వెంకట శేషయ్య.

"మా భూములు లోగడ ఎకరం 7, 8 వందలుంటే ఇప్పుడు రు. 2500/- నుంచి 3000 వరకు పెరిగాయి" అన్నారు సంతృప్తిగా "ఈ నేలంతా ఉప్పు చేహ్యడానికి, లాభం తగ్గించడానికి, వంట యిక తమవారి జీవనం వేస్తామనుకొంటున్నాము. దీనివి మా బ్రాతువారు లాభనష్టాలు లేకుండా అసలు భరీమను పరవరా చేస్తామని తెలియపరచారు అని కూడా చెప్పారు. "మరి దీనిని రెండవ వంట కూడా వేస్తారా?" అని అడిగితే "తప్పకుండా వేస్తాము. మాకు అంతముంపు భాధలేదు ఇసుకనేల మూలాన నీటిని పీల్చేస్తుంది. అదికాకుండా ప్రతి యేడు రెండు పంటలు పండించడంవల్ల ఈ నేలంలోని లౌను క్రమంగా తగ్గుతుందని అనుకుంటున్నాము" అన్నారు.

నా వెంట పి. డబ్ల్యు. డి, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ భద్రిరాజు కూడా వచ్చారు.

"ఈ కాలువ చివరి భాగాలకు నీరు ఇంత పుష్కలంగా ఎలా అందిస్తున్నారండీ? అని వారి నడిగితే "G.M F. 2,5 బ్లాకులకు రావ్సు పాలం కాలువ ద్వారాను, 3 4 బ్లాకులకు వేముదీవి కాలువ ద్వారాను గత ఏడాది నుంచి సి డబ్ల్యు. డి. రెవిన్యూశాఖ సమష్టి కృషితో ప్రత్యేకంగా మొదట ఈ కాలువ చివర భూములకు నీరు అందేలా ఏర్పాటు చేశాము" అన్నారు.

అక్కడి వారందరి వద్దనుంచి సెలవు తీసుకొని వస్తుంటే అనిపించింది— ఈ వేములదీవి తూర్పు తాళ్ళు ప్రాంతమొక్కటేగాదు వట్టిచవిటినేలలు. ఇప్పుడు పస్యశ్యామలంగా వున్న వంటభూములు, విశంగా రైతులలోని కృషి, సమన్వయను అర్థంచేసుకొని వాటిని సకాలంలో పరిష్కరించే ప్రయత్నాలుచేపే అధికారుడుంటే, దేశంలో తిండి కొరతను త్వరలోనే తీర్చవచ్చును.

అధిక దిగుబడినిచ్చే కొత్త గోధుమ వంగడం



లూధియానా రైతులు ట్రాక్టర్లను అధికంగా వాడుతున్నారు.

లూధియానా జిల్లా రైతులు ఇంతవరకు స్థానిక గోధుమ వంగడాల నుంచి అత్యధికమైన దిగుబడులను పొందుతూనే వారు. ఇంకా హెచ్చు దిగుబడులనిచ్చే వంగడాలకోసం వారు ఆతురతతో ఎదురు చూస్తుండేవారు. వారు కోరుకున్నదే కొత్త వంగడం ఒకటి రానేవచ్చింది. 'లర్మా రాహో' అనబడే ఈ కొత్త గోధుమ రకం పుణ్యమా అని వారు ఇప్పుడు ప్రవంచంలో కల్లా హెచ్చు దిగుబడులను పొందుతున్నారంటే వారికే కాదు భారతీయ రైతులందరికీ అది గర్వకారణమని చెప్పాలి.

ఈ గోధుమ రకాన్ని లుధియానాలో రెండేళ్ళ క్రితం 70 హెక్టారులలో ప్రయోగాత్మకంగా వండించారు. ఈ రెండేళ్ళలోనే ఈ వంగడం 40,000 హెక్టార్ల మేరకు వ్యాపించింది. ఈ గోధుమ ఇచ్చే అధిక దిగుబడిగోత లుధియానా (పంజాబు) రైతులలో వ్యవసాయసిద్ధమైన సాహసము, ఉత్సాహం కూడా ఈ పనివిజయానికి దోహదం చేశాయి.

మొదట 1965-66 రబీలో ప్రగతిశీలమైన కొందరు రైతులకు "లర్మారోహో" విత్తనాలను వంచిపెట్టారు. వారు వాటితో రోహో గోధుమ వంగడం వండించి, ఇది బాలా మేలైన రకం అని తెలుసుకొన్నారు. అంతటితో సంతృప్తి చెందేరకం కాదు బగేర్‌సింగ్. అతడు ఇంతకంటె మేలు వంగడాలను పెరకనారంభించాడు. అతడి ప్రయాస వృథాకాలేదు, ఇప్పుడతడు హెచ్చు దిగుబడులు నిచ్చే కల్యాణ్ 227, ఎస్-308 వంగడాలను వండిస్తున్నాడు.

ఈ క్రొత్త వంగడాలు అధికతరమైన దిగుబడులు నివ్వడమేకాదు. వాట్ రంగు కూడా చక్కగా వుంటుంది, వాటి రుచికూడా అక్కడి ప్రజలకు నచ్చడంవల్ల అవి మంచి ధరలు పలుకుతాయి.

"స్థానిక వంగడాలు హెక్టారుకి 24 క్వింటాలులు. లర్మారోహో 33 క్వింటాలుల రాలుబడి వీయగా. ఏ. పి. 18 అనే వంగడం 41 క్వింటాలుల రాలుబడినిస్తుంది. మరి ఏది వండించడమంటారు?" అని అడుగుతాడు బగేర్‌సింగ్.

ఇంతేకాదు. పంజాబు రైతులందరకు మేలైన వ్యవసాయ పరికరాల యందు గల ఆసక్తి, నమ్మకం, బగేర్‌సింగ్ కమ్మాన్నిచూస్తే తెలుస్తుంది. అతని వద్ద రెండు ట్రాక్టర్లు, రెండు పంటనూర్పే యంత్రాలు, రసాయనిక ఎరువులను విత్తనాలను వేసే పరికరం వంటివి ఎన్నో వున్నాయి. ఎరువులను, విత్తనాలను వేసే పరికరం బగేర్‌సింగ్ స్వయంగా తయారు చేశాడు.

విద్యావ్యక్తితో నడిచే అతడు గొప్పవి బావులు అతడి విశాలమైన కమతాలికి పలు నీటిని సరవరా చేస్తాయి. విద్యావ్యక్తి సరవరాకి అంతరాయం వచ్చినప్పుడు వాడ టానికని ఒక డీసెల్ ఇంజను కూడా వుంచుకున్నాడు అతడు.

బగేర్‌సింగ్‌కు 80 ఎకరాల భూమివుంది. లూధియానా జిల్లాలో బగేర్‌సింగ్ వంటి పెద్ద రైతులే కాక సన్నకారు రైతులు కూడా అవకాశం లభిస్తే తారవిడువరు. లూధియానా అంతటా పూర్వభాగం పుష్కలంగా వుంది. అందువిమిత్తం ప్రభుత్వం ఒక పథకం ప్రారంభించింది. ఇప్పుడు లూధియానా రైతులు తమ 4.2 హెక్టారుల భూమిలో ఇంచుమించు నాలింట మూడు వంతుల విస్తీర్ణాన్ని సాగుచేయడానికి ఈ తూర్పు జలాన్ని వాడుతున్నారు.

నీటి విషయంవలెనే రసాయనిక ఎరువుల విషయంలోనూ లూధియానా రైతులు ప్రగతిశీలత్వం కనబడుతుంది. 1961 లో పాంజాబ్ వ్యవసాయ పథకం ప్రారంభించినప్పుడు 5,629 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు వాడారు. అదే 1968 లో 84,664 మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులు వాడారు. అనగా 1961 లో సగటున హెక్టారుకు 20 కిలోగ్రాముల రసాయనిక ఎరువులు వాడిన లూధియానా రైతు ఇప్పుడు హెక్టారుకు 260 కిలోగ్రాముల రసాయనిక ఎరువులు వాడుతున్నారు! ఇది జాతీయ సగటుకి పదిరెట్లు హెచ్చు.

ఇంతేకాదు, ఈ జిల్లాలో సహకార పరపతి ఉద్యమం కూడా చక్కగా నడుస్తోంది. ఏటా రెండుకోట్ల రూపాయలకన్న ఎక్కువ మొత్తం రైతులకి బుణాలుగా ఇస్తున్నారు. రైతులు ఈ బుణాలు మొత్తాన్నిటినీ పంట కోతలవగానే చెల్లించేస్తారు.

లూధియానాలోని వంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి చాలా దోహదపడుతుంది. పరిశోధనలు జరిపి, రైతులకు, విస్తరణ అధికారులకు శిక్షణయిచ్చి ఈ విశ్వవిద్యాలయం వ్యవసాయరంగంలో ముఖ్యపాత్రను నిర్వహిస్తోంది.

లూధియానా జిల్లాలో హెచ్చు దిగుబడి వంగడాలు ఇంకా ఇంకా విస్తరించే అవకాశాలు బాగావున్నాయి. అక్కడి రైతులు ఈ మేలు వంగడాలు చేసేమేలును స్వీయానుభవంతో తెలుసుకొన్నారు.

లూధియానా రైతులకు అంగబలంవుంది. అవకాశంవుంది. అవసరమైన వనరులున్నాయి. అటువంటప్పుడు వారు మరింత సుసంపన్నులు కావడానికి అడ్డేముంది?

[ఎఫ్. ఐ. యు.]

గవర్నర్ల నియామకం సమస్య

రాజ్యాంగాన్ని సవరించబోమని లోకసభలో మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20—గవర్నర్ల నియామకానికి సంబంధించి ప్రస్తుతంవున్న రాజ్యాంగ విధిందరలను సవరించే అవకాశం లేదని హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ విద్యా చరణ్ శుక్లా మొన్న లోకసభలో చెప్పారు.

శ్రీ గణేశ్ ఘోష్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూగవర్నర్లను శాసనసభలు ఎన్నుకోవాలని మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య చేసిన ప్రకటనను ప్రభుత్వం గమనించినదని తెలియజేశారు.

గవర్నర్ల నియామకానికి సంబంధించి ప్రస్తుతం రాజ్యాంగంలో వున్న విధిందరలలో ఎట్టి మార్పు చేసే అవకాశం లేదని ప్రభుత్వం పేర్కొన్నది.

భారతదేశంలో వరి విప్లవం

ప్రాచీన కాలంలో మొట్టమొదటిసారి మన దేశంలోనే వరి పండించబడినట్లు తెలుస్తున్నది. మొట్టమొదట పండించబడిన ఈ వరినే "ఇండికారకపు వరి" అని ఈనాడు కూడా పిలుస్తున్నారు. ఇది ముఖ్యంగా బర్మా, మలేసియా, థాయ్‌లాండ్, ఫిలిప్పైన్ దీవులలో పండించబడుతున్నది. జపాన్, మెడిటరేనియన్ ప్రాంతము, ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియాలలో కొన్ని భాగాలలో పండించబడు వరి రకాలను "జపానికా రకములు" అని పిలుస్తారు. ఉష్ణ మండల ప్రాంతాలలో ముఖ్యముగా ఇండోనీసియాలో పండించబడు రకములను "జపానికా రకములు"అని అంటారు.

ఇండికా రకముల కంటె జపానిక రకములు సుమారు నాలుగు రెట్లు ఎక్కువ పంట నివ్వడంచే రా రెండు రకాలను కలిపి కొత్త రకములను సృష్టించడానికి ప్రయత్నాలు జరిగినవి. ఈ ప్రయత్నాల ఫలితమే తంజావూరు జిల్లాలో విరివిగా పండించబడుతున్న ఎ. టి. టి-27 రకపు వరి వంగడము. ఈ వంగడం హెక్టారుకు సుమారు 5 టన్నుల పంట నిస్తుంది. కాని, ఇది పాత రకం కాకపోవడంచే హెక్టారుకు 40 కి గ్రా. మించి నత్రజనివి వాడినప్పుడు నేలమీదకు పడిపోతుంది.

అటు తరువాత తైవాన్‌లో చైనానుంచి కొనితెచ్చిన ఒక పొట్టివరి వంగడంలో ఇండికా రకపు వరివంగడమును కలిపి తైచుంగ్ నేటివ్-1 అను కొత్తవంగడాన్ని 1956 లో సృష్టించారు. అంతవరకు వున్న హెక్టారుకు 1.5 టన్నుల దిగుబడి నుంచి ఈ కొత్త వంగడంతో నాలుగు టన్నుల వరకు దిగుబడి పెరిగింది. అటు తరువాత మనిలాలోని అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థలో రాకెఫెల్లర్, ఫోర్డ్ ఫౌండేషన్ సంస్థల శాస్త్రజ్ఞులు ఈ వంగడంనుంచి హెక్టారుకు ఎడు నుండి ఎనిమిది టన్నుల వరకు పంట పండించగలిగారు. అటు తరువాత మొదటి దైనా వరి రకాన్ని తైచుంగ్ నేటివ్-1ని "పేటా" అను ఫిలిప్పైన్ రకపు వరి వంగడంలో కలిపి ఐ.ఆర్.8 అను వంగడాన్ని సృష్టించగలిగారు. ఈ "పేటా" రకం బెంగాల్ నుంచి కొనితెచ్చిన ఒక వరి వంగడానికి చెందినది. ఐ. ఆర్. 8 రకం తైచుంగ్ నేటివ్-1 కంటె 21 శాతం ఎక్కువ పంట నిస్తున్నట్లు తేలింది. దీని ద్వారా కేరళలో ఈ ఏడు వరి పంట 10 లక్షల టన్నుల నుంచి 18 లక్షల టన్నులకు పెరిగింది.

ఐ ఆర్ 8, తైచుంగ్ నేటివ్-1 లు ముతక రకానికి చెందినవి. అయితే ఇవి ఇప్పుడు దియ్యంగా వాడడానికి ప్రశస్తమైనవి. అందుచేతనే కేరళలో ఈ రకాన్ని ఎక్కువగా వాడుతున్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో ఇది అంతగా ప్రజాదరణను పొందలేదు. ఈ రకములనుంచి అత్యధికమైన పంటలు పండడానికి రైతులు నీరు, ఎరువులు, అధిక వ్యవసాయ పద్ధతులు విషయంలో అత్యధికమైన శ్రద్ధవహించాలి. ముఖ్యంగా పరిపక్వతకు నీటివాడకం విషయంలో ఎంతో శ్రద్ధవహించారు. తొలకరిలో మన దేశంలో ఎక్కువగా ఉత్పత్తులు జరుగుతాయి. ఈ సమయంలో చేసుకు నీరు పెట్టిన తరువాత ఎక్కువగా వర్షంకురిసి నట్లయితే చేను మునిగిపోతుంది. అంతేగాక ఒక చేనులో వేసిన ఎరువు మరొక చేనుకు కొట్టుకొని పోవడం కూడా చూస్తున్నాము. ముఖ్యంగా పైన పేర్కొనిన రెండు రకాలను విటిముంపు పనికిరాదు, అందుచేతనే ఈ రెండు రకాలను తొలకరిలో కాక దాళ్వా పంటగా పండించినట్లయితే అధికమైన పంటల నిస్తున్నాయి. వర్షాకాలంలో గాలికొలని తేమ వరనదికి రియల్ డైయిట్ వంటి తెగుళ్ళ ద్వారా ఈ పంటలకు విపరీతమైన నష్టం కలుగుతోంది. రబీపంట కాలంలో ఈ తెగుళ్ళ భయం వుండదు.

ఇటీవల వరి పరిశోధనా రంగంలో శాస్త్రజ్ఞులు సాధించిన విజయం "ఇయు." "పద్మ" అను కొత్త వంగడాల సృష్టి. తైచుంగ్ నేటివ్.1 రకమును, టి-141 అను రకంతో కటక్‌లోని కెంద్ర పరిశోధనా సంస్థలో ఈ రకములు సృష్టించబడినాయి. వీటిలో "పద్మ" రకపు వరి దియ్యం "ఇయు" రకమునంటె శ్రేష్ఠమైనది. అదే విధంగా తైచుంగ్ నేటివ్-1ను స్థానికరకంతో కలిపి ఆంధ్రప్రదేశ్‌లో "హంస" అను వరివంగడం సృష్టించబడింది. ఈ రకాలన్నీ స్థానిక రకాల వాణ్యతతోపాటు ఎక్కువపంట నీయగలవని అశించవచ్చు.

న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో తైచుంగ్ నేటివ్.1 తో ప్రత్యేకమైన దెహరాదూన్ బాస్మతి వరి వంగడాన్ని కలిపి పొట్టిరకం బాస్మతి వరివంగడాలు సృష్టించబడినాయి. ప్రస్తుతం వీటి విత్తనాలను బారీమొత్తన తయారుచేయడానికి ఏర్పాటు జేయబడినది. ఈ విత్తనాలను దాలినంతగా పండించిన తరువాతనే మన రైతులకు విడుదల చేయడం జరుగుతుంది. దీనివలన విత్తనాల వ్యాపారంలో జరుగు అనేక అవాంఛనీయ పరిస్థితులను అరికట్టవచ్చునని ఆశించబడుతోంది.

ఈ వరి వంగడముల ద్వారా అత్యధికమైన పంటలను పండించడానికి నీటి పారుదల విషయంలోను, ఎరువుల విషయంలోను విశేషమైన శ్రద్ధ వహించాలి. రైతులకు నీటిద్వారా అత్యధికమైన ప్రయోజనం కలగడానికి వాటిలో డిమాన్స్ట్రేషన్ పథకాలు ఎంతగానో తోడ్పడగలవని ఆశించవచ్చును.

[ఐ సి ఎఆర్.]

జనవాక్యం

నరసరావుపేటలో కిరోసిన్ కొరత

నరసరావుపేటలో కిరోసిన్ బ్లాక్‌మార్కెటు జరుగుతున్నందున కండ్

"ప్రజోద్యమాన్ని ఖాతరు చేయకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు"

తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో శ్రీమతి శాంతాబాయి హెచ్చరిక

ఆందోళనకు బాధ్యులైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆక్షేపించాలని డాక్టర్ మేల్కోటే ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 20—

ప్రస్తుతం తెలంగాణాలో జరుగుతున్న ఆందోళన చిన్న పిల్లలు చేసే అల్లరి పిల్లరి పనులుకాదని, ప్రజాందోళన అని శ్రీమతి శాంతాబాయి నిన్న ఇక్కడ జరిగిన తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో హెచ్చరించారు.

ప్రజాఉద్యమాన్ని ప్రధాని ఖాతరు చేయకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని కూడా ఆమె స్పష్టం చేశారు.

(శనివారం నాడు జరిగిన తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో కొంతమంది సభ్యులు ప్రసంగాలను "ఆంధ్రజ్యోతి" విన్నవే ప్రసరించింది. మరి కొంతమంది సభ్యులు ప్రసంగాల వివరాలకు ఈ దిగువ పొందుపరుస్తున్నాము—ఎడిటర్.)

సత్యాగ్రహం చేస్తున్న ఖైదీలకు మూడేళ్ళు, ఆలుగేళ్ళు శిక్షించి విధించాడాన్ని అమె తీవ్రంగా గర్హిస్తూ, ఇటువంటివి సైనిక పరిపాలనలో కూడా జరగవని అన్నారు.

రాష్ట్రంలో ఇంత భారీఎత్తున ఉద్యమం జరుగుతున్నప్పటికీ, శాసనసభ్యులు ఎందుకు ముందుకు రావటంలేదని అమె ప్రశ్నించారు.

శాసనసభ్యులు వచ్చినా రాకపోయినా, ప్రత్యేక తెలంగాణా మార్గం అచ్చిరంగా వచ్చితీరుతుందని శ్రీమతి శాంతాబాయి ఉద్ఘాటించారు.

తెలంగాణా ప్రజలకు విషమ పరీక్ష

ఆ తర్వాత పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే ప్రసంగిస్తూ తెలంగాణా ప్రజల జీవితంలో నేడు విషమపరిస్థితి నడుస్తోందని, వాస్తవ దృష్టిలో జరుగుతున్న విషయాలను అర్థంచేసుకొని పరిష్కార మార్గం చూడాలని అన్నారు.

ఆయన ఇంకా అన్నారు:

"దౌర్జన్యవర్యాలను అణచివేయ వలసినదే. అయితే ఏల్లెందుకు ఈ ఉద్యమంలో బయలుదేరారని ప్రశ్నిస్తున్నారు. వారు చేస్తున్నది మీమా మనసులో వున్నదానను వ్యక్తం చేయడమే అందులో తప్పే మిటి? వారు అనుసరిస్తున్న పద్ధతులు తప్పు కావచ్చు కాని తమ ఆందోళన మను వ్యక్తపరచుకోవడం మాత్రం తప్పు కాదు. గత 12 సంవత్సరాలలో జరిగిన అన్యాయాలకు వారి వేదిరక్తం పెద్దలపై ఎదురు తిరిగింది. ఇంతవరకు జరిగిన అన్యాయాలకు కేంద్రాన్నికూడా నేను నిందిస్తున్నాను.

నాగార్జునసాగర్ నీరు

"నాగార్జునసాగర్‌లోని నీరు ఆంధ్ర ప్రాంతానికి ఎక్కువగా మళ్ళిస్తున్నారన్న పద్ధతులున్నవి. దానిపై ఉన్నత స్థాయిలో నిపుణుల సంఘాన్ని నియమించి ఎందుకు నిర్ధారణ జరపరు?"

ఆందోళన ప్రారంభమైన గత మూడు నెలలోను రాష్ట్ర పరిస్థితి అనవసరిస్తున్న నిర్లిప్తతవల్ల బరిని డాక్టర్ మేల్కోటే తీవ్రంగా ఖండిస్తూ నిన్నటి హైదరాబాద్‌లో అమానుషంగా పోలీసులు కాల్పులు జరిపారని, మొన్న గొలిగూడలో స్త్రీలను అవమాన పరచారని అయన అన్నారు. ఈ దుస్సంఘటనలపై ఒక్కరూనోరెత్తి ఖండించలేకపోవడం అయన ఎత్తించారు. మనం ఎరికి పున్నామా లేక పద్చామా అని అయన అన్నారు. ఇక్కడ జరుగుతున్నదారుణకాండనుఖండిస్తూఆంధ్ర ప్రాంతంలోని వారు కూడా ఒక్కమాట చెప్పకపోవడం విచారకరమని అయన విమర్శించారు.

"ప్రత్యేక తెలంగాణా కావాలని ప్రజలు కోరుతున్నారు. కాని ప్రధానాన్ని మీరు అర్థం చేసుకోలేరా? మనం ఉద్యమాలలో పరికిన, లేకపోయిన, పిల్లలు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తారు" అని అయన స్పష్టం చేశారు.

చేసిన తప్పులకు ఈ ప్రభుత్వాన్ని బహిరంగంగా అభిశంసించారని, ఈలో పునైనా ఈ ప్రభుత్వం రాజీనామా చేయగలదని తాను ఆశిస్తున్నానని డాక్టర్ మేల్కోటే అన్నారు.

శ్రీమతి రోడామిస్త్రీ ప్రసంగం

శాసనసభ్యురాలు శ్రీమతి రోడామిస్త్రీ ప్రసంగిస్తూ ప్రస్తుత అశాంతి ఈనాడు ఒక్కసారిగా వచ్చినదికాదని, చాలాకాలంగా వున్నదని అన్నారు. అయితే ఎవరూకూడా ఇంతవరకు దాన్ని పట్టించుకోనలేదని. దీనికి కారణం ఇన్నాళ్ళుగా ప్రభుత్వంలో వున్న పెద్దలు అసువరిస్తూవచ్చిన వైఖరే నని ఆమె అన్నారు.

అయితే, ఆ పెద్దలు ఈ నాడు ఉద్యమంవెనుక బయలుదేరారని, ఏ పెద్ద లైతే ఇన్నాళ్ళు తమ కళ్ళఎదుట జరుగుతున్నఅన్యాయాలనుచూస్తూ, సహిస్తూ మిన్నకున్నారో వారే ఈనాడు ఉద్యమం వెనుక వున్నారని ఆమె అన్నారు.

"శాసనసభ్యులకు సిగ్గుచేటు"

నల్గొండ జిల్లాకుచెందిన శ్రీమతి కమల మాట్లాడుతూ ఉద్వేగంగా ప్రజా ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ శాసనసభ్యులు చేతులు ముడుచుకొని కూర్చొనడం సిగ్గుచేటని విమర్శించారు.

మంత్రి పదవులకోసం, శాసన సభ్యత్వాలకోసం ఇంకా ఏవేవో ఆశలతో ప్రజలకు ద్రోహం చేస్తున్నారని ఆమె విమర్శించారు.

పైగా విశాలాంధ్రకోసం అనాడు ఒప్పందంపై సంతకాలు చేసిన పెద్దమనుషులు డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ జె. వి. నరసింగరావు మొదలైనవారందరూ నోరు మూసుకు ఎందుకు కూర్చోవాలి? అని ఆమె ప్రశ్నించారు.

"అయినా, ఇంత ఉద్యమం జరుగుతున్నా, ప్రజల ముందుపోయే ధైర్యం ఇంకా మనకు లేదు, పదవులపై ఆశతో ఇంకా గోడమీద నిల్లిగానే కూర్చున్నాము. పైగా గాంధీజీ వారసులమని చెప్పుకుంటున్నాము. ఆ మహాత్ముని వేదు చెప్పుకొని బ్రతకడానికి మీకు హక్కులేదు" అని శ్రీమతి కమల అన్నారు.

శ్రీ. జి. సంజీవరెడ్డి విమర్శ

శాసనసభ్యుడు శ్రీ జి. సంజీవరెడ్డి ప్రసంగిస్తూ, ఇంకా ఏదో పిల్లలు చేస్తున్నారని ఉపేక్షించడం మంచిది కాదని అన్నారు. ఈ ధోరణివల్ల రాష్ట్రానికి ప్రజలకు హాని కలుగుతుందని అయన హెచ్చరించారు.

ప్రజా ఉద్యమాలలో దౌర్జన్య సంఘటనలు జరగడం సహజమని అన్నారు. అందువల్ల ఉద్యమాన్ని ఖండించడానికి వీలులేదని. దానిని సరిగా అర్థం చేసుకొనాలని అయన అన్నారు. పిల్లలుచేసే అల్లరి మీద భావించిన ఎక్కడో ఎందాయతీ ఎన్నికలు ఎందుకు వాయిదా వేశారో చెప్పాలని అయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ వాదులను, ఇతర పెద్దలను ఎగ్జిక్యూటివ్ డిటెన్షన్ చట్టంక్రింద గూండాలను అరెస్టు చేసే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 151 క్రింద అరెస్టు చేయడం అన్యాయమని అయన చెప్పినప్పుడు సభ్యులు 'సిగ్గు, సిగ్గు' అని కేకలు వేశారు.

"పదవులను నిలుపుకొనడానికే సంతకాల ఉద్యమం"

పదవులను నిలుపుకొనడానికే సంతకాల ఉద్యమానికి తలపడడాన్ని గర్హిస్తూ, ఇటువంటి పనులు కాంగ్రెసు ఎరికానికి కూడా దారితీయగలవని అయన హెచ్చరించారు.

అంతేకాదు. ఆంధ్రప్రదేశ్ పుండాలనే నాయకులే తమ కాళ్ళారంతో, ఇంతకాలంతో తమ చేతులారా ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేసిన వారవుతున్నారని అయన విమర్శించారు.

మనముందు ఈనాడువున్నది ఒక్కటే సమస్య. రాష్ట్రాంగరీత్యా హామీలు ఇస్తారా ఇవ్వరని, లేదా ప్రత్యేక తెలంగాణా ఇవ్వరని. ఇంతకు తప్ప వేరే మార్గంతరంలేదని అయన అన్నారు.

ప్రధాన మంత్రి ప్రకటన ఒప్పుకోకపోతే, అమెను అవమాన పరచినట్లవుతుందంటున్నారు, కాని ఒప్పుకుంటే ప్రజల మెడకు ఉరికాడు బిగించినట్టుకాగలదని అయన అన్నారు.

రాష్ట్రాంగరీత్యా హామీ నివ్వకపోతే రాజీనామా చేయగలమని. కేంద్రానికిరాష్ట్ర మంత్రి మండలి ఖచ్చితంగా చెప్పాలని శ్రీ జి సంజీవరెడ్డి అన్నారు.

శ్రీ చొక్కారావు ప్రసంగం

శ్రీ జె. చొక్కారావు తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

"జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో జరిగిన ఒప్పందం విపులమైనదని 12 సంవత్సరాల అనుభవం ఓరూపించింది. అలాంటప్పుడు అయన కుమార్తె శ్రీమతి ఇందిరతీసుకొనే నిర్ణయాలు అమలు జరుగుతాయని నమ్మకం ఎలా కలుగుతుంది? ఇటువంటి అనుమానాలు కలుగకుండా వుండడానికి వీలు లేదు.

"జనవరి 19వ తేదీన జరిగిన ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిచేసిన ప్రకటనలోని విషయాలే దాదాపు ఈనాడు ప్రధాని చేసిన ప్రకటన వున్నవి.

"చెప్పుకోదగ్గ కొత్త అంశాలేమీలేవు. అలాంటప్పుడు ఇన్నాళ్ళు ప్రజలలో పోయిన నమ్మకం ఇప్పుడు ఒక్కసారిగా కలగాలంటే ఎలా సంభవం.

"ప్రజలలో ఆగ్రహం చెలరేగింది. నమ్మకం పోయింది. ఎవరో కొందరు స్వార్థపరులు వెనుకవుండి ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నారనడం తెలంగాణా ప్రజలకే ద్రోహం చేయడం అవుతుంది. ఇది ప్రజా ఉద్యమం, ప్రజలు నడిపిస్తున్నారు.

"ప్రజా ప్రతిపాదులైన మనం పరిస్థితి సరిగా అవగాహన చేసుకొనాలి. ప్రజల కోర్కెలను అర్థంచేసుకోలేనివారు ప్రజావిశ్వాసాన్ని మనం కోల్పోయినవాళ్ళమౌతాము.

"ఈ నాడు ఇక్కడ మీరంతా నిర్భయంగా మీ మీ మనసులోని అభిప్రాయాలను వ్యక్తంచేయాలని నా కోర్కె. ఒక్కటే హెచ్చరిక నాది. ఆంధ్ర నేతలే ఏర్పడిన తరువాత అనేక సంకటాల ఉద్యమాలు బయలుదేరి, అడుగడుగునా బాధ్యాన్ని తంత్రాన్ని మంటకలిపాయి. ఇప్పుడు సంపూర్ణ స్వాతంత్ర్యంతో అందరూ మాట్లాడాలన్నదే నా కోర్కె.

శ్రీ పాగ పుల్లారెడ్డి

తెలంగాణా ఉద్యమం అరాజక ధోరణిలో సాగకూడదని శ్రీ పాగ పుల్లారెడ్డి అన్నారు.

శ్రీ పుల్లారెడ్డి ఇంకా ఇలా అన్నారు:

"12 సంవత్సరాల తరువాతనే ఈ నాడు ఆంధ్రప్రదేశ్ పుండాలా లేదా అన్న సమస్య ఉత్పన్నమైనది. ఆ నాడు కావాలని విశాలాంధ్ర ఏర్పాటు చేసుకున్నాము. పెద్ద రాష్ట్రాలు వుండాలని, దానివల్ల ఆంధ్రులకు లాభిస్తుందని విశాలాంధ్ర ఏర్పరచుకొన్నాము. అది సాధించుకోవడానికి కొన్ని క్రమపద్ధతులలో ఉద్యమాన్ని సాగించాలి.

"ఈనాడు తెలంగాణా ప్రత్యేక తెలంగాణా కోరడం తప్పు అని అన్నాను. కాని నా వ్యక్తిగత అభిప్రాయాలు అటువుంచి. ప్రత్యేక తెలంగాణా కోరిక తప్పని నేను అన్నాను. కాని కోరేందుకు కొన్ని క్రమపద్ధతులున్నవి—తరాలకొన్ని రెచ్చగొట్టరాదు. ఇది పిల్లలకు అర్థంచెప్పవలసిన సమస్యకాదు. ఉద్యోగస్థులకు అర్థంచెప్పవలసిన సమస్య కూడాకాదు. ఇది రాజకీయ సమస్య. రాజకీయ వాదులు తీర్చవలసిన సమస్య.

"అసెంబ్లీలో తెలంగాణాకు చెందిన శాసనసభ్యులంతా ప్రత్యేక తెలంగాణా కావాలని ఏకగ్రీవంగా తీర్మానించగలిగినారు. తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘం ఏకగ్రీవంగా ప్రత్యేక తెలంగాణా కోరుతూ తీర్మానం చేయగలిగిన నాడు ప్రత్యేక తెలంగాణా వస్తుంది.

"ఆ విషయం పార్లమెంట్ ముందుకు వెళుతుంది. పెద్దరాష్ట్రాలు ఉండడం మంచిదని 12 సంవత్సరాలనాడు తీసుకున్న నిర్ణయాలువిఫలమైనవికాదేమో. చిన్నరాష్ట్రాలు చేయడం మంచిదేమో అన్న ఆలోచన పార్లమెంటుకు అప్పుడు కలుగుతుంది. ఈ ఉద్యమాన్ని అయినా క్రమ పద్ధతిలో నడిపించారికాని. అరాజకాన్ని రెచ్చగొట్టరాదు అని నేను మనవి చేస్తున్నాను.

"12 సంవత్సరాలనాడు ప్రత్యేక తెలంగాణా కావాలంటూ పెద్దపెట్టున జరిగిన ఉద్యమం ఒక్క నలుగురు తెలంగాణావారి సంతకాలలో ఒక్కమాటుగా నమసిపోయింది" విశాలాంధ్ర ఏర్పడింది.

"నాకు ఆశ్చర్యం వేసింది. ఇంత ఉద్యమం ఏమైనదని? ఏ విషయమైనా గట్టిగా మాట్లాడేవి నలుగురే కదా! అని మేము అనుకున్నాము

"ఇక నా విషయం: నేను ఆంధ్రప్రదేశ్ కోరుకునే వాడిని. ఆనాడు విశాలాంధ్ర ఏర్పాటాలని కోరినప్పుడు కూడా రక్షణలను నేను కోరలేదు. తెలంగాణాలో ఆంధ్రులకో పోటీచేసే శక్తిపెరగాలని. వారితో సమానంగా పైకిరావాలని, అట్టి సామర్థ్యం పెంచుకోవాలని అనాడు అభిప్రాయపడ్డాను. ఈనాడు అంతే. ఆంధ్రప్రదేశ్‌లోనే ఆంధ్రుల భవిష్యత్తు వున్నదని నా విశ్వాసం.

శ్రీ టి. అంజయ్య

ప్రత్యేక తెలంగాణను కోరడంతప్ప వేరే గత్యంతరంలేదని శ్రీ టి. అంజయ్య అన్నారు. సంహారం సత్వరంగా జరగకపోతే విడాకులు కోరడం సహజమేనని అయన అన్నారు. ఎట్టి త్యాగాలైనాచేసి ప్రత్యేక తెలంగాణా సాధించడానికి అందరూ సంసిద్ధులు కావాలని అయన అన్నారు.

జి. నారాయణరెడ్డి

శ్రీ జి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"12 సంవత్సరాలు ఓపికపట్టాము ప్రధాన మంత్రి ప్రకటన ఏ మిటో చూడడానికి మరొక 12 మాసాలు ఉద్యమం ఆపడం కూడదు? ఇది ప్రజా ఉద్యమం అనడం పొరపాటు, ఇలా అనేవారికి సిగ్గులేక పోయినా, వినేవారికైనా సిగ్గుండాలా" అని అయన అనగానే సమావేశంలో వివాదం చాలమంది అసమ్మతితెలియచేస్తూ అయనను మాట్లాడనీయరాదని అధ్యక్షుణ్ణి కోరారు.

సభలో మరొకవక్తంవారు లేని వాస్తవ తంత్రాన్ని అరికట్టడం సబబుకాదని అన్నారు. మాట్లాడే వారిని మాట్లాడనిచ్చి ఓపికతో వినడం నేర్చుకొనాలని అన్నారు.

సభలో గందరగోళం

సభలో కొద్ది క్షణాలపాటు గందరగోళం చెలరేగింది. అధ్యక్షుడు శ్రీ చొక్కారావు కలుగచేసుకుంటూ సభలో వివాదం విశ్వద్ధంగా క్రమశిక్షణతో అభిప్రాయాలను ఓపికతో వినాలని, అలాగే మాట్లాడేవారు కూడా సరువవాక్యాలు మాట్లాడడం దాలించాలని కోరారు.

శ్రీ జి. నారాయణరెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఈనాడు చూస్తున్న ఉద్యమం ప్రజా ఉద్యమంకాదు. కేవలం అరాజకమని అన్నారు.

ఇలా అరాచకం ద్వారా ప్రత్యేక తెలంగాణా సాధించి ఏమి చేసుకొనాలని అయన ప్రశ్నించారు. పిల్లలను ప్రోత్సహించి, డబ్బు లిచ్చి కొంత మంది ఉద్యమాన్ని నడిపిస్తున్నారని అయన విమర్శించారు.

ఇది బ్రహ్మానందరెడ్డి కాదినెట్. ఈఉద్యమం ఇన్నాళ్ళు సాగుతోంది కాని, మరొక రైతే ఈ పాటికి అణచివేసి వుండేవారని అయన అన్నారు.

ఎవరో సంతకాలు పెట్టమంటే గుడ్డిగా పెట్టే అనామకులం కాదని అయన అన్నారు.

శ్రీమతి సుమిత్రాదేవి

శ్రీమతి సుమిత్రాదేవి మాట్లాడుతూ ఆందోళన నడితే లాభంలేదని జాగ్రత్తగా అలోచించి నిర్ణయాలు గైకొనాలని అన్నారు. ఆలస్యం అయిన కొద్దీ పరిస్థితి విషమిస్తున్నదని, బాయికుట్ పరిస్థితుల నిర్ణయాలను తీసుకొని తమ నాయకుల అభిప్రాయాలను తెలియచేయాలని అన్నారు.

శ్రీ జి. శ్రీనివాసులు ప్రత్యేక తెలంగాణను కోరగా ప్రజలలో నమ్మకం కలిగేందుకు ప్రభుత్వం సత్వరమే దర్యాప్తు గైకొనాలని శ్రీ పుసుపోత్తమరెడ్డి కోరారు.

రెండున్నర సేర్ల ఉప్పు ఖరీదు 18 రూపాయలు

నేపాల్‌లో పరిస్థితి

కట్మండూ, ఏప్రిల్ 20— నేపాల్‌లో ఉప్పు అతి ప్రియమైన వస్తువుగా తయారైంది. స్థానిక ఎత్తైన వాళ్ళలనుబట్టి నేపాల్‌లోని ఉత్తర ప్రాంతాలలో రెండున్నర సేర్ల ఉప్పు పదునెనిమిది రూపాయలు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది.

టిబెట్‌లో దాలీక్యం దాదాపు నిరిపేయడం మూలంగా ఈ పెరుగుదలకు కారణమవుతున్నది. ఉత్తర దేశాలమధ్య ప్రయాణం మారకాలు దెబ్బతినడం మూలంగా ఇది జరిగిందంటున్నారు.

ప్రస్తుతం ఉప్పును భారతదేశం నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రవాణా ఇబ్బందుల మూలంగా ధర బాగా పెరిగిపోయింది

పాస్కుంజామ్‌లో కాల్పుల విరమణ సంఘం సమావేశం

ఉత్తర కొరియా చర్యకు నిరసనగా అమెరికా వాకౌట్

సియోల్, ఏప్రిల్ 20 — అమెరికా గూఢచారి విమానాన్ని ఉత్తరకొరియాకూల్చి వేసినందుకు విరసన తెలియజేసిన తరువాత పాస్కుంజామ్ వద్ద జరుగుతున్న ఐక్యరాజ్య సమితి కాల్పుల విరమణ కమిషన్ సమావేశం నుంచి అమెరికన్ మేజర్-జనరల్ జేమ్స్ డి. నాప్ వాకౌట్ చేశారు.

ఈ సమావేశం 45 నిమిషాలపాటు జరిగిన తర్వాత అయన వాకౌట్ చేసినట్టు సమితి సైనికోద్యోగులు తెలియజేశారు.

ఉత్తర కొరియా ఒక వక్తకం ప్రకారం తమ గూఢచారి విమానాన్ని కూల్చివేసినట్టు అమెరికన్ మేజర్-జనరల్ ఆరోపించారు.

ఇ.సి-121 గూఢచారి విమానం ఎవరికి చెందినదని ఉత్తర కొరియా మేజర్-జనరల్ చున్‌నున్-రి మూడుసార్లు ప్రశ్నించిన తర్వాత అమెరికా సైనికాధికారి వాకౌట్ చేశారు.

అమెరికా గూఢచారి విమానం కూల్చివేయబడిన సంఘటనను గురించి ఉత్తర కొరియా ప్రతినిధి ప్రసంగించడానికి అవకాశం లభించలేదు.

తమ గూఢచారి విమానం ఉత్తర కొరియా గగన పరిధిని అతిక్రమించలేదని అమెరికా జనరల్ నాప్ పునరుద్ఘాటించారు.

భద్రతా సంఘానికి అమెరికా ఫిర్యాదు

న్యూయార్క్, ఏప్రిల్ 20— గురువారంనాడు అమెరికా గూఢచారి విమానాన్ని కూల్చివేయడం ద్వారా ఉత్తర కొరియా అంతర్జాతీయ న్యాయసూత్రాలను ఉల్లంఘించినదని ఐక్యరాజ్యసమితికి అమెరికా ఫిర్యాదు చేసింది.

అయితే, ఈ సమస్యపై భద్రతామండలి సమావేశం జరగాలని కోరారు.

ప్రాంతీయ అసమానతల నిర్మూలనకు చర్యలు

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సూచన

వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం చేయ[illegible] విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ — శుద్ధ ప్రణాళిక ముసాయిదా పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి తీవ్ర అసంతృప్తి వెలిబు[illegible] జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో నిన్న అయన [illegible] సంక్షిప్తా ప్రాంతీయ అసమానతల తొలగింపుకు సత్వరచర్యలు గై[illegible] నాలని కోరారు

కేంద్రం అదనంగా వెయ్యి లేక 1200 కోట్ల మొత్తాన్ని వెనుకబడిన రాష్ట్రాలకు మార్చమే ఎందాలని అయన సూచించారు ఇది కేంద్ర వనరుల సమకూర్చడం ద్వారాను, లోటు బడ్జెటును ప్రస్తుతం వున్న 880 కోట్లనుంచి 1200 కోట్లకు పెంచడం ద్వారాను సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సూచించారు.

ప్రభుత్వానికి చెందిన ఆర్థిక సంస్థలు కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వి సంస్థలకు మాత్రమే బుణాలు ఇవ్వవలసిందిగా ఆదేశాలు ఎంపాలని అయన సూచించారు.

ప్రయివేటు రంగంలోని పరిశ్రమలు తమకు అవసరమైన నిధులను బ్యాంకుల నుంచి సమకూర్చుకొనగలవని అయన చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర సహాయం మైనస్ 83 కోట్లు వుంటుందని అయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రానికి 828 కోట్ల రూపాయలు చెల్లించవలసి వుంటుంది. కేంద్రంనుంచి లభించే సహాయం 240 కోట్లు మాత్రమేనని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

చతుర్థ ప్రణాళిక అమలునాటికి ఆంధ్రలో విద్యుత్ఉత్పత్తి 850 మెగావాట్లు మాత్రమే వుండగలదని ముఖ్యమంత్రి చెప్పారు.

చతుర్థ ప్రణాళికలో ఆంధ్రలో తలసరి పెట్టుబడి 90 రూపాయలుకాగా, మహారాష్ట్ర తలసరి పెట్టుబడి 20 రూపాయలని అయన వివరించారు.

కడచిన ప్రణాళికలలో ఆంధ్రకు కేంద్ర సహాయం నూటికి 12 వంతులుకాగా మహారాష్ట్రకు నూటికి 50 వంతులు, మద్రాసుకు 33 వంతులు లభించినట్టు అయన వివరించారు.

కేంద్రం ఇచ్చే గ్రాంటులు అన్ని రాష్ట్రాలకు ఒక పద్ధతిలో వుండేటట్టు చూడాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు.

నాలు కోట్ల జనాభాగల ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక పెట్టుబడి 860 కోటు కాగా అదే జనాభాగల మహారాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి 850 కోట్లు అని ఇది ఎంతవరకు సముచితమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

చెక్ సమస్యపై కమ్యూనిస్టు పార్టీలో చీలికలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20— చెకోస్లోవాకియాలో వారా రాజ్యాల సైనిక జోక్యాన్ని సమర్థిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తీర్మానం చేసిన ఫలితంగా పార్టీలో చీలికలు వచ్చినవి.

సైనిక జోక్యాన్ని ప్రతిపాదించిన వారిపై కమతీక్షణ చర్య గైకొనగలమని జాతీయ సమితి హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

రెండు రోజులపాటు సుదీర్ఘ చర్చల తర్వాత వార్సాకూటం రాజ్యాల చర్యను సమర్థిస్తూ ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 31 ఓట్లు రాగా, 27 ఓటు వ్యతిరేకంగా వచ్చినట్టు తెలుస్తున్నది. కొద్దిమంది సభ్యులు గైరహాజరుగా వున్నారు.

జాతీయ సమితి సభ్యత్వానికి శ్రీ సోమనాథలాహిరి రాజీనామా

కలకత్తా, ఏప్రిల్ 20 — పశ్చిమ బెంగాల్ స్టాండింగ్ మంత్రి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సోమనాథలాహిరి నిన్న జాతీయ సమితి సభ్యత్వానికి రాజీనామా చేసినట్టు అధికారికంగా తెలియవచ్చింది.

అయితే పశ్చిమ బెంగాల్ రాష్ట్ర సమితి సభ్యత్వానికి అయన రాజీనామా చేయలేదు.

శ్రీ లాహిరి రాజీనామాను జాతీయసమితి ఆమోదించినట్టు రాష్ట్ర కమ్యూనిస్టు వర్గాలు తెలిపారు. అయిన రాజీనామాకు కారణాలు స్పష్టంగా తెలియరాలేదు.

కృష్ణాజిల్లా పబ్లిక్ పరీక్షల నిర్వహణలో కొత్త పద్ధతి

విద్యాశాఖాధికారి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 20— సంవత్సరం పబ్లిక్ పరీక్షల పర్యవేక్షకులను నియమించడంలో అవలంబించిన విశిష్టమైన విధానాన్ని కృష్ణాజిల్లాలో ప్రవేశపెట్టినట్టు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ వెంకటస్వామి తెలియజేశారు.

ఒక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మరొకచోట పరీక్షలకు పర్యవేక్షకులుగా నియమించినట్టు ఇందువల్ల వారిలో ఆత్మవిశ్వాసం కలిగి, నైతికస్థాయి పెంపొందగలదని అయన పేర్కొన్నారు.

అంతేకాకుండా స్థానిక ప్రముఖులతో పరీక్షల ప్రధానాధికారులు, ప్రభుత్వ అధికారులు సంప్రతించి పరీక్షలు సవ్యంగా జరిగేందుకు సహకరించవలసిందిగా కోరడం కూడా విద్యాశాఖాధికారి తెలియచేశారు.

నలుగురు పాఠశాలల గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు, జిల్లా పరిషత్ డిప్యూటీ విద్యాధికారి ఇవి వారు ప్రత్యేక దార్యంతో అన్నింటిపట్ల పర్యవేక్షణ నిర్వహించడం ద్వారా సమర్థవంతమైన పరీక్షల పర్యవేక్షణ, నిర్వహణ జరుగుతుంది.

విద్యాశాఖకుగల రెండు డివిజనులు కాకుండా జిల్లా పరిషత్తు ఒకటి కలెక్టరు మూడు డివిజనులు ఏర్పరచి చేశారు. సమర్థవంతమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు కూడా జరిగింది.

ఈ సంవత్సరం పరీక్షలు 64 కేంద్రాలలో జరుగుతున్నాయి మొత్తం 21,378 మంది విద్యార్థులు ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షలకు హాజరవుతున్నారు. హయ్యర్ సెకండరీ మరియు పర్సనల్‌లకు 1329 మంది హాజరవుతున్నారు.

పరీక్షలు ఈ నెల 15వ ప్రారంభమై నవి. 26తో అయిపోతాయి.

ఇద్దరు విద్యార్థుల నిరవధిక నిరశనవ్రతం

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 20— ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును మిర్యాలగూడ తాలూకాకు చెందిన శ్రీ కె. దేవదానం అనే విద్యార్థి నిన్నటి తేదీ నుంచి నిరవధిక నిరశనవ్రతం ప్రారంభించాడు.

కొమ్మిదవ తేదీన మిర్యాలగూడకు తీసుకొని వెళ్ళారు, 14వ తేదీన అరెస్టు చేశారు. అనంతరం ఆస్పత్రిలో చేర్చారు.

శ్రీ కె. రామచంద్రరావు అనే మరొక విద్యార్థి ఎనిమిదవ తేదీన నిరశనవ్రతం ప్రారంభించాడు. ఇంకా దీక్ష కొనసాగుతూనే వుంది.

అంచెలవారీ నిరసనవ్రతాలు మిర్యాలగూడా తాలూకాలోనివేములపల్లి, ముదుగులపల్లి పెద్దపూర, చల్లకుర్తి, గుర్రంపాడు, మర్రిగూడ చింతపల్లి కొత్తపేట గుడిపల్లిలో మార్చి 23 నుంచి జరుగుతున్నాయి.

తెలంగాణా విద్యార్థి సంక్షేమ సమితి

నూతనంగా ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 20— మరొక విద్యార్థిసంఘం ఏర్పడింది. దీనిపేరు తెలంగాణా విద్యార్థి సంక్షేమ సమితి. న్యాయకళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీ నారాయణరావు ఈ సమితికి అధ్యక్షులు.

తెలంగాణా ప్రజలకు అన్యాయాలు జరిగినందుచేత, విద్యార్థులు ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని "ప్రజల ఎదుట పడడానికి దమ్ములేని" అశోహతులైన రాజకీయ వాదులు తమ స్వార్థబుద్ధితో చేపట్టారని సమితి ఒక తీర్మానంలో పేర్కొన్నది.

స్వార్థ ప్రేరితమైన ఈరాజకీయవాదులు తమ విద్యా సంవత్సరాన్ని విద్య వల్ల అసక్తిని చెడగొడుతూ ఇలా పీడించడాన్ని తాము సహించజాలమని కూడా ఆ తీర్మానంలో వుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి పరీక్షలు జరిపించాలని కూడా విద్యార్థి సంక్షేమ సమితి కోరింది.

విద్యార్థులను అణచివేయడానికి చర్యలు గైకొంటున్నందుకు ఈ సమితి ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

విద్యార్థులను బహుమతులు వదిలి తెలంగాణా లెజిస్లేటర్లు రాజకీయ పక్షాలు చూస్తూ పూరు కోరాలని ఆ తీర్మానంలో పేర్కొన్నది.

సమస్యకు రాజకీయ పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేసింది.

తెలంగాణా పరిస్థితిపై అనంతపురం జిల్లా పరిషత్ ఆందోళన

రాష్ట్ర విచ్ఛిత్తికి పాల్పడేవారిపై కఠినచర్యలకు విజ్ఞప్తి

అనంతపురం, ఏప్రిల్ 20— తెలంగాణాలో పరిస్థితులవల్ల తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతున్నదని అనంతపురం జిల్లాపరిషత్తు ఏకగ్రీవంగా ఒక తీర్మానంచేసింది

తెలంగాణా వారికి ఉద్యోగాల విషయమై రక్షణలు

తగు చర్యలను సూచించడానికి శ్రీ వాంఛూ అధ్యక్షతన జ్యూరిస్టుల కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—

రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలోను, స్థానిక సంస్థల ఉద్యోగాలలోను అభ్యర్థుల నియామకానికి సంబంధించి తెలంగాణా ప్రజలకు హామీ నిచ్చిన రక్షణలను సమర్థవంతంగా అమలుచేసే సమస్యను పరిశీలించడానికి ప్రముఖ న్యాయవేత్తలతో కూడిన ఒక ఉన్నతాధికార సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నేడు నియమించింది.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె. ఎన్. వాంఛూను ఈ ఉన్నతాధికార సంఘానికి ఛైర్మన్‌గా నియమించారు. మాజీ అటార్నీ జనరల్ శ్రీ ఎమ్. సి. సెతల్వాడ్, ప్రస్తుత అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ డేలు ఈ కమిటీలో సభ్యులు.

తెలంగాణా సమస్య పరిశీలన నిమిత్తం తెలంగాణా ప్రజలకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ హామీ నిచ్చిన ప్రకారం, నియమించ సంకల్పించిన అనేక ఉన్నతాధికార సంఘాలలో ఈ సంఘం ఒకటి.

ఈ కమిటీ తన నివేదికను "సాధ్యమైనంత త్వరలో" సమర్పించగలదని అధికార రీత్యా నేడొక ప్రకటనలో తెలిపారు.

ఈ కమిటికి పూర్తి అధికారాలు, సహకారాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేయగలదన్న ఆశాభావాన్ని కేంద్ర ప్రభుత్వం వ్యక్తం చేసింది.

ఈ కమిటీ పరిశీలించాలంటూ ఈ క్రింది విధంగా వుంటాయి:

1. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతానికి సంబంధించి, 1957 ప్రభుత్వోద్యోగుల (నివాస నిబంధనల) చట్టంలో వి మూడవ షెడ్యూల్ రాజ్యాంగ నిబంధనని సుప్రీం కోర్టు ఇటీవల తీర్చు నిచ్చిన దృష్ట్యా ఉద్భవమైన పారకదాధికారాలను పరిశీలించడం.

2. ఆంధ్రప్రదేశ్-తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రజలను ప్రభుత్వోద్యోగాలలో నిజమించే విషయంలో, ఆంధ్ర-తెలంగాణా వాయకులకు మధ్య 1956వ సంవత్సరంలో జరిగిన ఒడంబడికను, ఇటీవల 1969 జనవరి 19న హైదరాబాద్‌లో కుదిరిన అఖిలపక్ష ఒడంబడికను దృష్టిలో వుంచుకొని, తెలంగాణా ప్రజలను ప్రభుత్వోద్యోగాలలో నియమించడానికి తగిన రాజ్యాంగబద్ధ దర్యాలను, శాసనం రూపొందించే చర్యలను సూచించాలి.

3. పైన ఉదహరించిన ప్రయోజనాల నిమిత్తం తెలంగాణా ప్రాంతంలోను, హైదరాబాద్ రాష్ట్రంలోను స్థానిక సంస్థల పరిధులలో ఏగో. ప్రభుత్వోద్యోగుల రిక్రూట్‌మెంటుకు సంబంధించి నివాస నిబంధనలను, నివిధవట్టాలను సమీక్షించాలి, ఇదే విధమైన నివాస నిబంధనల సాధ్యాన్ని కొనసాగించే అవకాశాన్ని గురించి నిర్దేశిక సమర్పించాలి.

4. పై నివేదికలపై కమిటీ చేసిన సిఫారసులను సమర్థవంతంగా అమలుచేసే నిమిత్తం అవసరమైనట్టు పరిశీలించిన అన్ని నివేదికలపై సలహా నివ్వడం.

కాంగ్రెసు పార్టీ కొత్త ఆర్థిక విధానం

సుబ్రహ్మణ్యం నివేదిక ప్రాతిపదిక కాబోదని ఢిల్లీ గోష్ఠిలో శ్రీ నిజలింగప్ప వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 20—

కాంగ్రెసు పార్టీ నూతన ఆర్థిక విధానానికి సోషలిస్టు కార్యాచరణ గురించి సుబ్రహ్మణ్యం కమిటీ సూచించిన పథకం ప్రాతిపదిక కాబోదని నిన్న ఇక్కడ కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప తెలియజేశారు.

అది శ్రీ సి. సుబ్రహ్మణ్యం వ్యక్తిగతమైన అభిప్రాయాలను మాత్రమే ప్రతిపాదిస్తున్నదని, అందుగురు సభ్యులతోకూడిన కమిటీ దృక్పథాన్ని అది సూచించడం లేదని శ్రీ నిజలింగప్ప విమర్శించారు.

నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ సుబ్రహ్మణ్యం పిత్రం చేసిన నివేదికను అధికారయుతమైన పత్రంగా పరిగణించరాదని కాంగ్రెసు భావించడంలేదని శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

కాంగ్రెసు మహాసభ చర్చించి, ఆమోదించగల ప్రత్యామ్నాయ ఆర్థిక కార్యక్రమాన్ని హరిద్వార్ కాంగ్రెసు అధ్యక్షి నిజం నుంచి చేయనున్న ప్రసంగంలో సూచించనున్నారా? అన్న ప్రశ్నకు శ్రీ నిజలింగప్ప బదులివ్వలేదు.

కాంగ్రెసు దుస్సాహస ధోరణిని ప్రతిపాదించేవారు మితవాదంగా పెట్టుబడిదారీ సంఘటితమైనవి, జనసంఘాన్నైతే జాతీకరిస్తే చేసే వైతాళిక సంస్థగా అలరాడతున్నదని శ్రీ నిజలింగప్ప అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసు సంస్థ తనకు గర్వకారణమైనట్టు, దుస్సాహస ధోరణితో కక్షిలను తొలగించడం ద్వారా అది వ్యక్తిపరం కావాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

ఇందుకు నూతన ఆర్థిక విధానాన్ని ఆమోదించడం ప్రథమ సోపానం కాగలదన్న అభిప్రాయాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య క్రమానుగతం కావాలని, ఆకస్మికమైన తీవ్రదర్శ సంస్థ ఉనికికి హానికరం కాగలదని ఆయన అన్నారు.

ఫరీదాబాద్ కాంగ్రెస్ మహాసభకు తాను సిద్ధంచేస్తున్న అధ్యక్షోపన్యాసంలో పార్టీ నూతన ఆర్థిక విధానం విషయమై తన భావాలను స్పష్టంగా ప్రతిపాదించగలనన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆక్రమిత అరబ్ ప్రాంతాల సమస్య

వైదొలగేది లేదని ఇజ్రాయెల్ ప్రధాని ప్రకటన

టెల్ అవీవ్, ఇజ్రాయెల్, ఏప్రిల్ 20—

నాలుగు అగ్ర రాజ్యాలు యిచ్చే హామీల ప్రాతిపదికగా ఆక్రమిత అరబ్ ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకొనబోదని ఇజ్రాయెలీ ప్రధాని గోల్డామీర్ నిన్న ఇక్కడ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ చెప్పారు.

మధ్య ప్రాచ్యం సమస్య శాంతియుత పరిష్కారానికి డోర్డాన్ రాజు హుస్సేన్ ఒక కొత్త పథకం సూచించారన్న వార్తను దోర్డాయిన్ ప్రధాని నిన్న ఒక ఇంటర్వ్యూలో ఖండించారని కయిరో వార్తను బట్టి తెలుస్తున్నది.

శ్రీ బద్రీ విశాల్ పిట్టి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 19—సంయుక్త సోషలిస్టు వాయకుడు శ్రీ బద్రీ విశాల్ పిట్టిని నేటి సాయంత్రం "విధ్వంసమైన వేరోపణ"పై పోలీసులు అరెస్టుచేశారు.

రవీంద్ర సరోవరం స్టేడియం సంఘటనల సందర్భంలో ఇంతవరకు 278 మందిని అరెస్టు చేసినట్టు కలకత్తా వార్త.

బోనస్ కోసం హైకోర్టులో రిట్

విజయవాడ సభలో విద్యుత్ ఉద్యోగుల సంఘ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 20 — విద్యుత్ ఉద్యోగులకు చట్ట ప్రకారం రావలసిన బోనస్ విషయమై హైకోర్టులో రిట్ దాఖలు చేయడానికి విద్యుత్ ఉద్యోగసంఘ ప్రధాన వార్షిక సమావేశంలో తీర్మానించారు.

10 సంవత్సరాలు దాటిన అప్పర్ డివిజన్ గుమాస్తాలకు ఇంక్రిమెంటు లేకుండా ప్రమోషన్ యివ్వాలని తీర్మానించారు.

1967 సంవత్సరంలో వేతన సంఘం యిచ్చిన "ఇంక్రిమెంటు రిలీఫ్" చెల్లించకుండా బోర్డు యిచ్చిన మినహాయింపును రద్దు చేయాలని మరియొక తీర్మానంలో పేర్కొన్నారు.

ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంటు రెగ్యులేషన్సు అట్టాను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలికి వినియోగం చేయాలని కోరారు.

విద్యుత్ ఉద్యోగ సంఘంలో, రిటైరైన తరువాత నిమిత్తం లేకుండా అన్ని విషయాలను బోర్డు సంప్రదించాలని తీర్మానించారు.

సంఘం సమావేశానికి శ్రీ యస్. సత్యనారాయణ నేడు ఇక్కడ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు నందిరాజు శ్రీహరిరావు, యస్. ఎ. ఎస్. కామేశ్వరరావు, వి. వి. అవతారం, ఐ. సత్యనారాయణ ప్రభృతులు ప్రసంగిస్తూ, అవసరమైన ఎమర్జెన్సీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయుట, పని భారం తగ్గించుట, ఎనిమిది సంవత్సరాలు సర్వీసుగల కేజువల్సు (డ్రాప్సు)మెన్‌గా తీసుకొనుట ప్రయాణభత్యాలు పెనుపెంటనే యిచ్చివేయడం మొదలైన కొత్తకోరికలను ఆందోళనద్వారా సాధించడం జరిగినదని పేర్కొన్నారు.

"పదవి ముఖ్యమా? రాష్ట్ర శ్రేయస్సా?"

శ్రీ బ్రహ్మానందరెడ్డి తేల్చుకొనవలసిన సమయం ఆసన్నమైనదని కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. శ్రీ శనక్కాయల అంకమ్మ హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, ఏప్రిల్ 19—

రాష్ట్ర శ్రేయస్సు ముఖ్యమా, తన ముఖ్యమంత్రి పదవి ముఖ్యమా శ్రీ బ్రహ్మానందరెడ్డి తేల్చుకొనవలసిన సమయమానన్నమైనదని, ఇప్పటికే పరిస్థితులు అదుపు దాటిపోయాయని, ఆలస్యించిన రాష్ట్ర సమైక్యతకు భంగం వాటిల్లగలదని, దాగుడు మూతలకు, దస్కతుల సేకరణకు సమయం మించిపోయిందని కాంగ్రెస్ శాసనసభ్యులు శ్రీ శనక్కాయల అంకమ్మ నేడొక ప్రకటనలో హెచ్చరించారు.

శ్రీ అంకమ్మ తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

సుదీర్ఘ చారిత్రాదిలో జరిపిన ఆంధ్రోద్యమం నుంచి ఆంధ్రోద్యమంవరకు గుంటూరు మండలం పేరుప్రఖ్యాతులు నార్చిన విప్లవం యావదాంధ్ర ప్రజానీకానికి తెలిసిన విషయమే. ఆంధ్రోద్యమానికి పుట్టినిల్లయి, దూసకల్పన చేసినది గుంటూరుసీమయే. అఖిలభారత ఖ్యాతి గడించిన అనాటి ఆంధ్ర నాయకుల అవిరళ కృషి పరిణతనాగనే ఆంధ్రప్రదేశ్ అవతరించింది. ఆంధ్రప్రదేశ్ అవతరణయే యావద్భారత దేశంలోని భాషా ప్రయుక్త రాష్ట్రాల అవతరణకు నాందీప్రస్తావనగా నిలిచింది. అఖిల భారత ఖ్యాతి గాంచిన ఆంధ్రరత్న, దేశభక్త ముగ్గురు ఆంధ్ర నాయకులు గుంటూరు మండలం వారే. ఆంధ్రదేశానికి నవీన ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రజల ప్రేమాభిమానాలను పోగొట్టుకొనిన కీర్తిశేషులు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గుంటూరు మండలవాసియే. ఆ మహనీయులందరు పదవీవ్యామోహం లేక రాష్ట్ర ప్రజల కొరకు తమ సర్వస్వం సమర్పించి త్యాగమూర్తులైనారు. ఆ త్యాగమూర్తులకు వారసుడుగా, ముఖ్యమంత్రిగా, అధికారిగా వ్యవహరిస్తున్న శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తాను దేశభక్తుని త్యాగధనులకు అలవాటైన గుంటూరు నివాసి నని స్మృతికి దెచ్చుకొని, రాష్ట్ర సమైక్యతా పరిరక్షణ విషయంలో ఎట్టి త్యాగానికైనా సంసిద్ధులకావలసిన గుంటూరు మండల ప్రజలని - సమర్పించేయాలి.

"సత్యేక తెలంగాణా అంటోన విషయంలో ప్రధాన మంత్రి గానించిన నిర్ణయాలు ప్రజలకు తెలంగాణా ప్రజల నిర్ణయాన్ని ఏ విధంగాను మార్చలేవని రాజకీయాలు ముజువగతున్నది. తెలంగాణాలో అతి త్వరితంగా సమస్యను పరిష్కరించడానికి, తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాలను సరిదిద్దడానికి, ఆంధ్రప్రదేశ్ సమైక్యతను నిలబెట్టడానికి అవతరణ యోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు రాష్ట్రాన్యాయగా కృషిచేస్తున్న నేటి బాధా వరణంలో మన ముఖ్యమంత్రి తన పదవిని త్యాగంచేసి తెలంగాణా ప్రజల విశ్వాసానికి పాత్రుడైనవానికి వాయకత్వం కట్టబెట్టుట ద్వారా రాష్ట్రాన్ని చిచ్చుత్తి నుంచి కాపాడి, అరవరాల నుంచి అర్థంచిన గుంటూరు మండల రాజకీయ ప్రతిష్ఠను కాపాడుట అయన ప్రథమ కర్తవ్యం.

"జనవరి 19 వ తేదీ జరిగిన అఖిలపక్ష ఒప్పందం ఆంధ్ర ప్రజల ఎదట జరిగిన ఒక మహాపరాధం. తత్ఫలితంగా జీవితాలు పొట్టచేతపట్టుకొని ప్రజలు తున్న వేలాది ఆంధ్రోద్యోగులు తమ ఉద్యోగాలకు తిలోదకాలివ్వవలసిన దుస్థితి ఏర్పడింది, ఆంధ్రుల మాన ప్రాణాలకు రక్షణలేని విషమ పరిస్థితులు నెలకొనినాయి. ఆంధ్రులు అవమానాలకు గురియై, భార్యా బిడ్డలతో ఇక్కడుండలేక వలసపోవలసిన భీతిని పరిస్థితి ఏర్పడింది. ఆ పరిస్థితి నెదుర్కొనడానికి మంత్రి వర్గంలో వి పట్టుకొవ్వడు ఎట్టి చర్యను తీసికొనకపోవడం ద్వారా ఆంధ్రుల విశ్వాసాన్ని కోల్పోయారు. పైగా ఆ ఒప్పందం ఆటు తెలంగాణా ప్రజల విశ్వాసాన్నిగాని, ఇటు ఆంధ్రప్రజల విశ్వాసాన్నిగాని చూరగొనకపోగా తెలంగాణా ఉద్యమం బలపడుటకు కారణమైంది.

"తెలంగాణా ప్రజలను ఏవిధంగానైనా సంతృప్తి పరిచడం కోసం ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్న లొంగుబాటు ధోరణి తెలంగాణా ఉద్యమ విశ్వరూపాన్ను దోహదకారియగుచు ఆంధ్రప్రజల అభిమానానికే నవాలుగా నిలిచినది. తెలంగాణా ప్రజలు ముఖ్యమంత్రిని నమ్మలేని పరిస్థితి ఏర్పడింది. తెలంగాణావాదుల అభ్యర్థనలకు గురియైన అంశాలను పరామర్శించవలసిన నైతిక బాధ్యతను కూడా శ్రీ రెడ్డి విస్మరించారు.

"ఈ సందర్భంలో ఆంధ్ర శాసనసభ్యులు రాష్ట్ర సమైక్యత దృష్ట్యా "ముఖ్యమంత్రికి రిక్తిపత్రం" ఇవ్వడం చేయుటకుండు ఏమన్నా లగుదురని ఆశించుచున్నాను. ఇట్టి వినిశ్చిత సమయమున రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా సరియైన సలహాలివ్వ, మార్గదర్శకులైన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి తెంతయో అని నందనీయులు."

దక్షిణ వియత్నాంలో హానోయ్ సేనలకు విశేష నష్టాలు

శనివారం దాడులలో రెండు వందల మందికిపైగా మృతి

సైగాన్, ఏప్రిల్ 20— దక్షిణ వియత్నాంలో నిన్న ఉత్తర వియత్నాం సేనలపై అమెరికన్ సేనలు టాంకులతో దాడి చేసి విశేషనష్టం కలిగించినట్టు సైనికప్రతినిధి చెబుతున్నారు.

మెదట ఒకవారం రోజుల ముగిసిన 30 కిలోమీటర్ల తర్వాత జరిగి కాల్పులు ప్రారంభమైనవని, ఈ కాల్పులు మూడున్నర గంటలపాటు జరిగినవని అయన తెలియజేశారు.

ఈ పోరాటంలో 102 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారని, మొన్న జరిగిన ఒక పోరాటంలో 20 మంది మరణించారని అయన చెప్పారు.

కమ్యూనిస్ట్ మండలం దగ్గరగా జరిగిన ఒక పోరాటంలో 11 మంది అమెరికన్లు మరణించారని, 20 మంది గాయపడినారని అమెరికా సైనిక ప్రతినిధి వివరించారు.

అమెరికా గూఢచారి విమానం కూల్చివేత

ఉత్తర వియత్నాం సైనికుల్చిన అమెరికన్ గూఢచారి విమానాన్ని కూల్చివేసినది. హనోయి రేడియో నిన్నరాత్రి వెల్లడించింది.

హైఫాంగ్ నగరం మీదుగా ఎగురుతున్న ఈ విమానాన్ని స్థానిక కాలమానం ప్రకారం నిన్న 12.20 గంటలకు కూల్చివేశారు.

దానిలో ఇప్పటివరకు ఉత్తరవియత్నాం వారు 3279 అమెరికన్ విమానాలను కూల్చివేశారు.

పూరీ శంకరాచార్యపై చర్య గైకొనే సమస్య

పాట్నా, ఏప్రిల్ 19—పాట్నా పట్టణ అస్పృశ్యతను నిర్మూలిస్తూ ప్రకటన చేసినందుకు పూరీ శంకరాచార్యపై కేసు పెట్టవలసిందిగా బీహార్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సలహా, ఇంకా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నట్టు ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. ఇంకా ఎటి నిర్ణయం గైకొనలేదని అయన అన్నారు.

సూయెజ్ కాల్వపై తిరిగి దీక్షణ సమరం

కయిరో, ఏప్రిల్ 20— సూయెజ్ కాల్వ మీదుగా నిన్న తిరిగి కాల్పులు. ఇజ్రాయెల్ ఆక్రమించి జరిగిన కాల్పులలో ఇజ్రాయెల్ బాంబులు పెట్టబడిన నవం వాటిలినట్టు కయిరో రేడియో నిన్న తెలియజేసింది.

అయితే తమ వైపున ఎట్టి నష్టాలు సంభవించలేదని ఇజ్రాయెల్ ప్రతినిధి ఎర్కొన్నాడు.

సరిక్కటాలకు ఉత్తర వైపున గల ప్రాంతంలో అరబ్‌లపై ముందుగా కాల్పులు ప్రారంభించినట్టు ఇజ్రాయెల్ ప్రతినిధి చెప్పాడు. అంద్యాత ఈ కాల్పులు ఇస్మాయిలియా దక్షిణ ప్రాంతానికి విస్తరించినవని అయన చెప్పాడు.

ఈ కాల్పులు 90 కిలోమీటర్ల పొడవున రెండున్నర గంటలపాటు జరిగినవని, సమితి పరిశీలకుల అభ్యర్థనపై పోరాటం నిలిచిపోయినదని కయిరో వైనిక ప్రతినిధి తెలియచేశారు.

మెదట ఒకవారం రోజుల ముగిసిన 30 కిలోమీటర్ల తర్వాత జరిగి కాల్పులు ప్రారంభమైనవని, ఈ కాల్పులు మూడున్నర గంటలపాటు జరిగినవని అయన తెలియజేశారు.

ఈ పోరాటంలో ఇజ్రాయెలీకు భారీ నష్టాలు సంభవించినట్టు ఈజిప్టు చేసిన ప్రకటనను సైనిక వర్గాలు ఖండిస్తూ ఒక్క ఇజ్రాయెల్ సైనికుడు కూడా గాయపడినట్టు ప్రకటించారు.

సూయెజ్ కాల్వ తూర్పు ఒడ్డునగల ఇజ్రాయెలీ స్థావరాలను విశేషనష్టాలు వంటివి చవిచ్చిన అరబ్‌లపై వాయుసేన దాడులు కొనసాగిస్తున్నట్టు కయిరో రేడియో నిన్న పేర్కొన్నది.

ఉత్తర టోర్నాన్ లోయలో పోరాటం

అమ్మాన్, ఏప్రిల్ 20 — ఉత్తర జోర్డాన్ లోయలో నిన్నరాత్రి రెండున్నర గంటలపాటు జోర్డాన్, ఇజ్రాయెల్ సేనల మధ్య ఫిరంగి పోరాటం జరిగింది.

జోర్డాన్ స్థావరాలపై ఇజ్రాయెలీ దళాలు ముందుగా కాల్పులు ప్రారంభించినట్టు అయన తెలియజేశారు.

ఇజ్రాయెల్ శకటాలకు నష్టం

ఈ పోరాటంలో ఎనిమిది ఇజ్రాయెల్ శకటాలు, మూడు ట్రక్కులు, ఒక జీపు ఒక కేంద్రం ధ్వంసమైనట్టు అప్రతిహత ప్రతినిధి వివరించారు.

గుంటూరు, ఏప్రిల్ 20— కనీస వేతనాలు కోరుతూ సమ్మెలో జరిగిన కొట్టుకొంటి పరిసర జవహర్ కాలేజ్‌పై సమీపం 20 వేల మంది కంగారూలు కూలీలు సమ్మె చేస్తున్నట్టు కార్మికుల కార్యదర్శి సంఘం అధ్యక్షులు శ్రీ టి. మద్దిరావు ప్రకటించారు.

దక్షిణ వియత్నాంలో హానోయ్ సేనలకు విశేష నష్టాలు

శనివారం దాడులలో రెండు వందల మందికిపైగా మృతి

సైగాన్, ఏప్రిల్ 20— దక్షిణ వియత్నాంలో నిన్న ఉత్తర వియత్నాం సేనలపై అమెరికన్ సేనలు టాంకులతో దాడి చేసి విశేషనష్టం కలిగించినట్టు సైనికప్రతినిధి చెబుతున్నారు.

మెదట ఒకవారం రోజుల ముగిసిన 30 కిలోమీటర్ల తర్వాత జరిగి కాల్పులు ప్రారంభమైనవని, ఈ కాల్పులు మూడున్నర గంటలపాటు జరిగినవని అయన తెలియజేశారు.

ఈ పోరాటంలో 102 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారని, మొన్న జరిగిన ఒక పోరాటంలో 20 మంది మరణించారని అయన చెప్పారు.

కమ్యూనిస్ట్ మండలం దగ్గరగా జరిగిన ఒక పోరాటంలో 11 మంది అమెరికన్లు మరణించారని, 20 మంది గాయపడినారని అమెరికా సైనిక ప్రతినిధి వివరించారు.

అమెరికా గూఢచారి విమానం కూల్చివేత

ఉత్తర వియత్నాం సైనికుల్చిన అమెరికన్ గూఢచారి విమానాన్ని కూల్చివేసినది. హనోయి రేడియో నిన్నరాత్రి వెల్లడించింది.

హైఫాంగ్ నగరం మీదుగా ఎగురుతున్న ఈ విమానాన్ని స్థానిక కాలమానం ప్రకారం నిన్న 12.20 గంటలకు కూల్చివేశారు.

దానిలో ఇప్పటివరకు ఉత్తరవియత్నాం వారు 3279 అమెరికన్ విమానాలను కూల్చివేశారు.

ఉత్తర టోర్నాన్ లోయలో పోరాటం

అమ్మాన్, ఏప్రిల్ 20 — ఉత్తర జోర్డాన్ లోయలో నిన్నరాత్రి రెండున్నర గంటలపాటు జోర్డాన్, ఇజ్రాయెల్ సేనల మధ్య ఫిరంగి పోరాటం జరిగింది.

జోర్డాన్ స్థావరాలపై ఇజ్రాయెలీ దళాలు ముందుగా కాల్పులు ప్రారంభించినట్టు అయన తెలియజేశారు.

ఇజ్రాయెల్ శకటాలకు నష్టం

ఈ పోరాటంలో ఎనిమిది ఇజ్రాయెల్ శకటాలు, మూడు ట్రక్కులు, ఒక జీపు ఒక కేంద్రం ధ్వంసమైనట్టు అప్రతిహత ప్రతినిధి వివరించారు.

గుంటూరు, ఏప్రిల్ 20— కనీస వేతనాలు కోరుతూ సమ్మెలో జరిగిన కొట్టుకొంటి పరిసర జవహర్ కాలేజ్‌పై సమీపం 20 వేల మంది కంగారూలు కూలీలు సమ్మె చేస్తున్నట్టు కార్మికుల కార్యదర్శి సంఘం అధ్యక్షులు శ్రీ టి. మద్దిరావు ప్రకటించారు.

"కంచెయే చేను మేస్తే కాపలా ఏమున్నది?"

మంత్రులను, వారి స్నేహితులను చూసి జడిస్తే రాష్ట్రం ఏంకావాలని శ్రీ మూర్తిరాజు ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు ఏప్రిల్ 19—

"మన రాష్ట్రం గందరగోళ పరిస్థితులలో వున్నది కంచెయే చేనుమేస్తే కాపలా ఏమున్నది? ఇంత అరాచకం, ఆందోళన జరుగుతున్నా ఎవరూ పట్టించుకోనడం లేదు మంత్రులను వారి స్నేహితులను చూచి భయపడితే మనం ఏం కావాలి?" అని శాసనసభ్యులు, రాష్ట్ర భారత సేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ సిహెచ్ వి పి. మూర్తిరాజు నిన్న సాయంత్రం చిలకలూరిపేటలో బహిరంగ సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు

శ్రీ మూర్తిరాజు ఇంకా ఇలా అన్నారు: "పనిచేసే వాడు తక్కువై, విమర్శించే వాడు ఎక్కువ కావడం చేసిన దేశానికి ఈ గతి పట్టింది. పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని తీరవలసిందే. ఏ పార్టీలో నైన మనం ఎటువంటి శాసనసభ్యులను ఎన్నుకొంటే అటువంటి పరిపాలనే సాగుతుంది. మంత్రులు తప్పుచేసినా వారికి దండలువేసి పనులు చేయించుకొంటున్నాము"

చిలకలూరిపేట పట్టణ ప్రజల తరపున శ్రీ చెరుకుపల్లి సత్యనారాయణ శ్రీ మూర్తిరాజుకు ఒక విశిష్టత్వాన్ని సమర్పిస్తూ "మా పట్టణ మధ్య తరగతి ప్రజలు గత మూడు సంవత్సరాలుగా పడ్డాడు చేశ, పంటలు పండక, పండిన పంటలకు సరిలయిన ధరలు రాక పదే బాధలను పడలేని స్థితి, కంసులు పరిపాలనను తలదన్నే శ్రీ శాసనారి పరిపాలన, వారి అనుచరుల అమానుష కృత్యాలకు, అక్రమార్జనలకు, వారి పలుకే సహకారాల మేరకు ఎటువోద్యోగులు పీకనిక్క ధర్మం వలన సామాన్య ప్రజలకు, మనచేత ప్రజాస్వామ్య వ్యవస్థకే తీవ్రమైన ద్రోహం జరుగుతోంది.

"ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామిక రాజ్యాంగానికి, రాష్ట్ర ఐక్యతకు ఎంతటి ఉపద్రవ పరిస్థితులు ఎర్పడినవో, వాటి వివరణకు నీడు కాదుస్తున్న సీరజాతులెవరో మీకు పరిపూర్ణంగా తెలుసు.

"మన రాష్ట్ర కాంగ్రెసుపెద్దన్న, ఆంధ్ర రైతన్న అయిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారి మాదిరిగా మీరు కూడా ఈ కలుషిత వాతావరణ వివారణకు ఎత్తికా ప్రకటన చేయనవి మా విజ్ఞప్తి. పూజ్య గాంధీజీ ఆశించిన నైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలు, ఉత్తమ గుణాలు కలుగచేయుటకు మీవంటి సహృదయులు, విమర్శలంక ప్రజా సేవకులు పిర్దేశించిన పాదయాత్రకు ఒక అర్థమూ, పరమార్థమూ ఉంటుంది" అని అన్నారు.

మాజీ శాసనసభ్యులు, గుంటూరు జిల్లా భారత్ సేవక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు ప్రసంగిస్తూ, "గాంధీజీ సిద్ధాంతాలను ప్రభుత్వాలే అనుసరించడం లేదు మద్యపాన నిషేధం శాసనంలో "నిషేధం" మాత్రమేఅయిపోయింది గ్రామాలలో హరిజనులకు సమానసాయి కలిగిందా లేదు. అస్పృశ్యతాభావాలలో సంపూర్ణమైన సామరస్యాన్ని, ఐకమత్యాన్ని సంపాదించవలసియున్నాం. గ్రామ పంచాయతీలను, సమితులను, పరిషత్తులను, శాసనసభలకు జరిగే ఎన్నికలు గ్రామాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఎన్నికల సమయంలో వచ్చిన అభిప్రాయ భేదాలు శాశ్వతంగా నిలచుటచే గ్రామాలు అధ్వాన్నస్థితికి వచ్చాయి. 22 సంవత్సరాలనాడు స్వాతంత్ర్యాన్ని సంపాదించిన త్యాగులకు మంచి నీరులేని గ్రామాలు ఎన్నో వున్నాయని చెప్పుకోవడం విచారకరం" అని అన్నారు.

నాదెండ్ల సమితి అధ్యక్షులు శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరెడ్డి సమర్పులో కార్యక్రమాని అధికార దాహంతో మునిగిపోకుండా ప్రజా సేవయే ప్రధానంగా భావించాలని అన్నారు.

మాజీ శాసనసభ్యులు శ్రీ నూలా వెంకటేశ్వరులు, శ్రీ చనమీడుసాహెబ్, శ్రీ జి. వెంకటేశ్వరులు ప్రభృతులు గాంధీజీ ఆశయాలను వివరించారు.

గాంధీజీ శత జయంత్యుత్సవ సందర్భంగా శ్రీ మూర్తిరాజు బృందం ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేస్తూ నిన్న చిలకలూరిపేట వచ్చినప్పుడు బహిరంగ సభ జరిగింది.

"పెద్దమనుషుల ఒప్పందానికి ఎట్టి విలువలేదు"

(1 వ పేజీ తరువాయి)

శ్రీ చొక్కారావు ఈ సమస్యను పరిష్కరించడానికి ఎంతో ఓపికతో కృషి చేస్తున్నారు. "పాత గుడుపులో, కొత్త మిత్రులతో" మంత్రివర్గం పాగిస్తున్నాము. అందరు సహకరించాలి.

దీనిని ముగా రాజకీయంగా చిత్రించడం పొరపాటు. పి. ఇ. సి. ఎన్నికలో శేషలం పిటిషన్లు దాఖలు చేసినట్టు శిబిరాలు నిర్వహించి ప్రయోజనం లేదు. పదవు కొరకు ప్రాకులాడవద్దు. మాకు బలం వుందని నిరూపిస్తాము. బలం వుందని రేపు జరుగబోయే సర్వసభ్య సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెట్టడానికి ప్రయత్నించ వద్దు.

విషమ సమస్య

శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ అఖిల భారతదేశంలోనే ఇది ప్రత్యేకమైన విషమ సమస్యగా పరిణమించిందని అన్నారు.

విద్యాసంబంధమైన వక్షోభం వివారణకు భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం ఒక పరిష్కారంగా కాంగ్రెస్ మహాసభ పాగించింది. ఆ ఆధారంతోనే భాషా ప్రయుక్త రాష్ట్ర విభజన జరిపారు. 1953 లో కాంగ్రెస్ మహాసభలో జరిగిన తీర్మానమే దీనికి ఆధారం.

12 సంవత్సరాల తరువాత మళ్ళీ ఈ సమస్య ఉత్పన్నమయింది. ఇప్పుడు కూడా ఇది అఖిల భారత రూపం దాల్చింది. ప్రతి రాష్ట్రంలోను వెనుకబడిన ప్రాంతాలున్నాయి. ఇది మనం ఇక్కడ తేల్చవలసిన సమస్య కాదు.

జాగ్రతగా ఆలోచిస్తే పెద్ద రాష్ట్రంలోనే నైపర్గికంగా కొన్ని సౌకర్యాలున్నాయి.

అయినా ఈనాడు మళ్ళీ దేశాన్ని అంగ, వంగ కళింగాంధ్ర వున్న రాష్ట్రాలుగా విభజించవలసిన రోజు వచ్చిందా? అన్ని విషయం మనం తెల్సుకోవలసింది కాదు.

అన్యాయాలు జరగలేదని ఎవరు అన్నారు?

ఇక తెలంగాణా సమస్య విషయంలో "అన్యాయాలు జరగలేదని" ఎవరన్నారు? అయితే జరిగిన అన్యాయాలు రాష్ట్ర విచ్ఛిత్తి గదంటి అలా చింపే స్థితికితీసుకు వెళ్ళేంత తీవ్రమైనవి కావు.

న్యూఢిల్లీ, ఇంగ్లాండ్ మధ్య భావ సమైక్యత సిద్ధించడానికి 250 సంవత్సరాలు పట్టింది. 12 సంవత్సరాల అనుభవంలోనే ఇంకా విచ్ఛిన్నత

పల్లెలు:బస్తీలు

గుంటూరు : ఇటీవల ఈ జిల్లాకు చెందిన ముప్పాళ్ళ, కారంపాడు, దుముద గ్రామాలలో జరిగిన అమ్మవారల ఊరేగింపులలో ఆంధ్రప్రదేశ్ జీవరక్షణ సంఘంవారి కృషిఫలితంగా, పోలీసుఉద్యోగులు, స్థానికపురప్రముఖుల సహకారంవల్ల ఏటా కొనసాగుతూ వస్తున్న జంతుబలులను ప్రజలు మంగా పూర్తిగా విడుపులచేశారు.

చామంద్ర : ఇటీవల ఇక్కడి రక్షక సంఘానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు : ప్రెసిడెంటు : శ్రీ పిన్నకొండ వెంకయ్య, వైస్ ప్రెసిడెంటు: శ్రీ మందిటి వీరాస్వామి, సెక్రటరీ : శ్రీ మందిటి సుబ్బయ్య, జాయింట్ సెక్రటరీ : శ్రీ మందిటి రంగారావు, కోశాధికారి : శ్రీ అవసిరెడ్డి గోపయ్య.

జగ్గయ్యపేట : ఇటీవల ఇక్కడి శ్రీ భవాని ముక్తేశ్వరస్వామి లలితాదేవికి జగ్గయ్యపేట పంచాయతీ సమితి వారి నీటి సరఫరా పథకంకింద ఉచితంగా కనెక్షను ఇచ్చిన నీటి పైపును నంచిగామ దేవస్థానపు ఇన్స్పెక్టరు ప్రారంభోత్సవం కావించారు. నీటి పైపుకు అయిన ఖర్చును శ్రీ కొప్పు సదాశివమూర్తి భరించారు. కళ్యాణ మండపంగెటును బహూకారించిన దుకాణ శ్రీ వాగ్మి లక్ష్మీనరసింహారావును మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఎం. ఎస్. ఎస్. శాస్త్రి కృతజ్ఞతలను తెలిపారు.

పెద్దకూరపాడు : ఇక్కడ జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ పదోన్నతిపై బదిలీ అయిన శ్రీ డి. పిచయ్య శ్రీ జి నీలకంఠం ఎన్నారై. శ్రీ ఆర్. పద్మనాభరావు, శ్రీ బి జోగులు సమక్షంలో దండుగోపాలపురం గ్రామానికి చెందిన 32మంది నిరుపేద హరిజనకుటుంబాలకు ఇండ్లుకట్టుకొనడానికి పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ ఎం. ఎస్. ఎస్. శాస్త్రి కృతజ్ఞతలను తెలిపారు.

పెద్దకూరపాడు : ఇటీవల ఇక్కడి రక్షక సంఘానికి ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు : ప్రెసిడెంటు : శ్రీ పిన్నకొండ వెంకయ్య, వైస్ ప్రెసిడెంటు: శ్రీ మందిటి వీరాస్వామి, సెక్రటరీ : శ్రీ మందిటి సుబ్బయ్య, జాయింట్ సెక్రటరీ : శ్రీ మందిటి రంగారావు, కోశాధికారి : శ్రీ అవసిరెడ్డి గోపయ్య.

పామర్రు : మొన్న ఇక్కడి శ్రీసుభదా కళ్యాణమందిరంలో పామర్రు భారతీసమితి ఆధ్వర్యాన "దేశోద్ధారక" శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు ఎనభైఏళ్ళపుట్టినరోజు ఉత్సవం జరిగినది. శ్రీ గుళ్ళపల్లి రామబ్రహ్మం సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కొడూరి శ్రీరాములు ప్రార్థన చేశారు. శ్రీ కోగంటి దుర్గాచలికాసురావు సందేశాలను చదివారు. శ్రీ కొడూరి శ్రీరాములు, చలసాని లక్ష్మీనారాయణ వర్య ఎద్యాలను చదివారు. శ్రీయుతులు జి. వెంకటసుబ్బయ్య, పుంటనాల వెంకట నరసయ్య, పుంటనాల శేషగిరిరావు టి. వీరాంజనేయులు శ్రీ నాగేశ్వరరావు ఎంతుల చెళ, భాషాసేవల గురించి ప్రసంగించారు.

చింతలపూడి : ఇటీవల ఫైర్ అపీసరు శ్రీ బి. జె. ఫ్రెడరిక్ అధ్యక్షతన ఇక్కడి పురవీధులలో ఓరగెంపులో అగ్నిప్రమాదాల నుంచి పురజనులు తీసికొనవలసిన జాగ్రత్తల గురించి ప్రచారం చేశారు.

అంబాజీపేట : తూర్పుగోదావరి జిల్లా మిమ్మిడివరం పంచాయతీ సమితికి చెందిన దొంతకుర్రు అప్పర్ ఎలిమెంటరీ స్కూలు భూమిపూజ వార్షికోత్సవం జరిగినది. జాతీయ పతాకాన్ని శ్రీ బి. వీరభద్రం ఆవిష్కరించారు. సాంస్కృతిక సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ అకాశం సన్యాసి అనే చిటికెదాసు అధ్యక్షత వహించారు. పత్తి ప్రదర్శన కాలను బి. డి. ఓ శ్రీ బి హెచ్ పి నాథాబత్తుణరావు ఆవిష్కరించారు. ప్రాచీన కవిత గురించి శ్రీ ఎం. పాపిరాజు ఉపన్యసించారు పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో గ్రామస్థులు ముందంజవేయవలెనని శ్రీ కె. రాజరత్నం, శ్రీ ఎస్. సూర్యనారాయణరాజు, శ్రీ బి. హెచ్ పి నాథాబత్తుణరావు ఉపన్యసించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. వెంకటరెడ్డి వార్షిక నివేదికను చదివారు. శ్రీ కొప్పిశెట్టి సూర్యనారాయణ బహుమతులను ఎంచారు. బాల బాలికలు, పూర్వవిద్యార్థుల వినోద కార్యక్రమాలతో పొద్దుగడిచినది.

తుని : ఇటీవల పాయకరావు పేట హైస్కూలు ఆవరణంలో మాతాపితలను కోల్పోయిన అనాథ బాలలకు అన్నవస్త్ర వసతి విద్యా సౌకర్యాలను కలిగించే శరణాలయ నిర్మాణ నిధికొరకు శ్రీ రాజాపాగి సూర్యనారాయణరాజు (మారిదాబు) అధ్యక్షతన నర్తకి కుమారి యడవల్లి రమ నృత్య ప్రదర్శనలు జరిగాయి.

మురికిపూడి : ఇటీవల నరసరావుపేట తాలూకా మురికిపూడి మాతాశిశు సంక్షేమ కేంద్రంలో మహిళా సంఘం ప్రథమ వార్షికోత్సవం జరిగినది. ఉపాధ్యాయినీ పర్సన్ శ్రీ దోనేపూడి చినవెంకటసుబ్బయ్య జాతీయపతాకమును ఆవిష్కరించారు. పాయింత్రం సభకు డాక్టరు కె. జయప్రదాదేవి అధ్యక్షత వహించారు. శ్రీమతి ఏ. అనసూయమ్మ ప్రాగతం పలికారు. బాలవాడి పాఠశాల ఉపాధ్యాయిని, శ్రీమతి జె సుశీల తమ విద్యార్థినీ విద్యార్థి బృందంచేత ఆటలు, పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శింపచేశారు. శ్రీ కందిమళ్ళ తిరుపతిరాయుడు బాల బాలికలకు బహుమతి ప్రదానం గావించారు. డాక్టరు కె జానకి రామయ్య వందన సమర్పణం చేశారు.

కంచికచర్ల : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థవారి ఆధ్వర్యాన కంచికచర్ల శాఖ గ్రంథాలయంలో ఇటీవల రెండు రోజుల పాటు గాంధీజీ జీవిత చిత్రప్రదర్శనం జరిగినది, తొలుత శ్రీ పందూరి సూర్యనారాయణ జెండా ఎగురవేయగా కంచికచర్ల సమితి అధ్యక్షులు శ్రీ చింతా వెంకటేశ్వరరావు ప్రదర్శన ప్రారంభించారు. బహిరంగ సభలో శ్రీ చింతా వెంకటేశ్వరరావు, శ్రీ వి. ఎల్లోపిరావు, ఎ. మాధవరావు, డాక్టరు పి. వెంకటేశ్వరరావు మొదలయినవారు గాంధీ సిద్ధాంతాల గురించి ఉపన్యసించారు. ప్రైవేటియన్ శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

గుంటూరు : స్థానిక కళాశాలలోను, హైస్కూళ్ళలోను ప్రథములుగా ఉత్తీర్ణులయిన బాల, బాలికలకు గుంటూరు జిల్లా, తాలూకా గ్రంథాలయ సంఘం వారు భగవద్గీత మొదలయిన పుస్తకాలను బహూకరించారు. తెనాలి, చుండూరు, కొప్పూరు, గ్రామాలలోని ఉన్నత పాఠశాలలలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు కూడా పుస్తకాలను బహూకరించారు. గ్రంథాలయోద్యమంలో ఇచ్చిన భాగమని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంఘం అనునైతంగు చిత్రపటి స్కూలులోని విభాగాలన్నిటిని పర్యవేక్షించి XI వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠాలను బోధించి క్రమశిక్షణ-విద్యార్థులు అనే అంశంలో వ్యాసరచనలు చేశారు.

'శ్రీపిన్నమనేనిటీచర్స్ గిల్డుహోం'

బందరులో నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు పామర్రు సభలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, ఏప్రిల్ 20— కృష్ణాజిల్లా టీచర్సు గిల్డుకు నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ పద్మశ్రీనేని ప్రభాకరరావును మొన్న ఇక్కడి హైస్కూలు ఉపాధ్యాయ సంఘంవారు సన్మానం చేశారు. సన్మాన సభకు గుడివాడ మునిసిపల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య అధ్యక్షత వహించారు.

జాతీయ కవి నిట్టూరు శ్రీ కొలూరు కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా కౌన్సిల్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శి శ్రీ వి. సుబ్రహ్మణ్యరావు, రాష్ట్ర సెకండరీ గ్రేడు టీచర్సు సంఘం కవీనేను శ్రీ కొనూరు పంచాయతీ శేషరావు జాతీయ ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీ ఎస్. శేషగిరిరావు మొదలయినవారు జిల్లా ఉపాధ్యాయ లోకానికి శ్రీ ప్రభాకరరావు నిరంతర కృషిని ప్రశంసించారు.

శ్రీ వి. ప్రభాకరరావు సన్మానానికి తమ కృతజ్ఞతలను తెలుపుతూ సంఘటితశక్తితో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం చేసికొనవలెనని. విజయవాడలో వచ్చే మే రెండవ టీచర్సు గిల్డుహోమును త్వరలో వేసిందుకులో "శ్రీ పిన్నమనేని టీచర్సు గిల్డుహోమ"గా నిర్మాణం చేయబోతున్నామని. జిలాటీచర్సు గిల్డుపరిధిలో మాసపత్రికను కూడా త్వరలో ప్రచురించ నున్నామని. విద్యార్థులు అభివృద్ధికి కూడా ఉపాధ్యాయులందు తీవ్ర కృషి చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్ని పొందవలెనని అభిలాషించారు.

జిల్లాటీచర్సుగిల్డు ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. రామచంద్రరావు శ్రీ కె. నాగేశ్వరరావు జిల్లాటీచర్సు గిల్డు ప్రధానకార్యదర్శి శ్రీ కె వి.ఎస్ ఎల్. నరసింహారావు గార్లును కూడా నూతన వస్త్రాలతో పామర్రు హైస్కూలులో సన్మానించనున్నామని. విద్యార్థులు అభివృద్ధికి కూడా ఉపాధ్యాయులందు తీవ్ర కృషి చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్ని పొందవలెనని అభిలాషించారు.

జిల్లాటీచర్సుగిల్డు ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. రామచంద్రరావు శ్రీ కె. నాగేశ్వరరావు జిల్లాటీచర్సు గిల్డు ప్రధానకార్యదర్శి శ్రీ కె వి.ఎస్ ఎల్. నరసింహారావు గార్లును కూడా నూతన వస్త్రాలతో పామర్రు హైస్కూలులో సన్మానించనున్నామని. విద్యార్థులు అభివృద్ధికి కూడా ఉపాధ్యాయులందు తీవ్ర కృషి చేసి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారాన్ని పొందవలెనని అభిలాషించారు.

లీటరు కిరోసిన్ రు 1—25

పామర్రులో అమ్మకం

పామర్రు, ఏప్రిల్ 20— కృష్ణా జిల్లా పామర్రులో గత కొద్దిరోజుల నుంచి కిరసనాయిలు దొరకడం లేదు.

లీటరు రూపాయి నుంచి రూ పాయి పావలా వరకు ధర పెరిగినది.

అయినప్పటికీ డీలర్లు అందరు అమ్మడంలేదు. వీరు ఎత్తైనట్టి వద్ద ప్రణయేటుగా అదనపు సొమ్ము చెల్లించి తీసేలని వస్తున్నదట. అందువల్ల చిల్లర వర్తకులకు రహస్యంగా డబ్బాల కొద్దీన అమ్ముకున్నారు. చిల్లర అమ్మకంతో అల్లరి వస్తుందన్న భయంతో డీలర్లు ఈ విధంగా చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇందువల్ల వాడకందార్లు అధికవ్యయం ప్రయాసలకు గురవుతున్నారు.

వెంటనే ఇందుకు సంబంధించిన అధికార్లు కిరసనాయిలు సరఫరాకు గల లోపాలను పరిశీలించి తగుదర్యాప్తు తీసుకోడం ద్వారా వాడకందార్ల ఇక్కట్లను తొలగించవలసిని ప్రజలు కోరుతున్నారు.

ఆర్య వైశ్య యువజన సంఘం స్థాపన

పామర్రు, ఏప్రిల్ 20— ఇటీవలకృష్ణాజిల్లా పామర్రు శ్రీ సుభద్ర కళ్యాణ మందిరంలో పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘాన్ని శ్రీ ఉటుకూరి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన స్థాపించారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ ముప్పిడి వెంకట కృష్ణారావు. కార్యదర్శిగా శ్రీ కోట రామలు సంయుక్త కార్యదర్శిగా శ్రీమంద సాల శేషగిరిరావు కోశాధికారిగా శ్రీ బొగ్గవరపు జాలయ్యను ఎన్నుకున్నారు.

పట్టులు శ్రీ యువకులు తాళ్ళూరి శివరామయ్య, గుండా లింగయ్య, నిలిశెట్టి కోటేశ్వరరావు, చిన్నం కాళిదాసు, ముప్పిడి సత్యనారాయణ, పాలువాడి వెంకటేశ్వరరావు.

ఈమ్పుగల్లులో శ్రీ పర్వతనేని దశరథరామయ్య మృతి

పామర్రు, ఏప్రిల్ 20— కృష్ణాజిల్లా ఈమ్పుగల్లులో చెందిన ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ ఎ్యతనేని దశరథ రామయ్య తమ 52వ ఏట హృద్రోగంతో స్వర్గారోహణం జరిపినారు. ఇటీవల పరలోకగతులయినారు.

ఆయనకు భార్య, తల్లి వున్నారు.

పామర్రు సివిల్ అసిస్టెంటు సర్జనుగా పనిచేస్తున్న తమ మేనల్లుడు శ్రీ చింతర వెంకట కృష్ణారావును ఆయన పెంచారు.

కత్తి చక్కెర

బందరు, ఏప్రిల్ 20— ఇటీవలి ఆధిక ధరలను లక్షించే పండదార, గుర్తింపు కార్డులకు కంట్రోల్ ధరకు లభించే చక్కెరలో కూడా కొన్ని చోట్ల బొంబాయి రవ్వ ఇతర పదార్థాలను కలిపి అమ్ముతున్నారని. పందదూర అడుగుగా తెలిగా తెబ్బకట్టిన పదార్థం కడుపుకోసి పెళ్ళ వాంతులు కలిగినున్నాయని అనేక మంది ఆందోళన చెందుతున్నారు.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సర్దుబాటు సమావేశంలో ప్రకాశం జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు శ్రీ ఓదూగంటి వెంకట సుబ్బయ్యను, ప్రకాశం జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యను, శ్రీ తిక్కవరపు రామిరెడ్డి నూతన వస్త్రాలతో సన్మానించారు

ఆంధ్రప్రదేశ్ విప్లవ కమ్యూనిస్టుల సంఘం ఏర్పాటు

అఖిల భారత సంఘంతో తెగతెంపుల పిమ్మట చర్య

విజయవాడ, ఏప్రిల్ 20—ఆంధ్రప్రదేశ్ విప్లవ కమ్యూనిస్టుల రాష్ట్ర సంఘాన్ని ఏర్పరచారు.

ఇక్కడకు సమీపంగా జరిగిన ఒక సమావేశంలో వారు అట్టి నిర్ణయం గైకొన్నారు.

విప్లవ కమ్యూనిస్టుల అఖిల భారత సమన్వయ సంఘంనుంచి రాష్ట్ర సంఘం తన అనుబంధాన్ని తెగతెంపులు చేసుకొన్న ఎనుబాత ఇట్టిధర్మ గైకొన్నారు.

కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాల పైన కొత్తపార్టీని ప్రారంభించడానికి శక్తివంతులని ప్రకటనలు చేయాలని సమావేశం నిశ్చయించింది.

దేశంలో ప్రజాస్వామ్యం స్థాపించాలన్న కడుపట్ట లక్ష్యంతో పోరాటాలు సాగించాలని కూడా ఈ సమావేశంలో నిశ్చయించారు.

సంవత్సరం క్రితం అతివాదులతో తెగతెంపులు చేసుకొన్న అనంతరం పరిస్థితి తిన ఈ సమావేశం పరిశీలించింది. శ్రీకాకుళం పోరాటాన్ని కొనియాడుతూ, మరింత విస్తృతపరచి సూచనంగా తుదికొన్ని ప్రాంతాలలో పోరాటం సృష్టించాలని పార్టీ సభ్యులను కోరింది

పన్నుల విధింపును ప్రతిఘటించి భూస్వాములు నడుపుతున్న ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వానికి అన్ని రంగాలలోను సహాయ నిరాకరణ జరపాలని కూడా ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

చేనేత పరిశ్రమకు వలసిన వస్తువులపై సుంకాలు రద్దు

విశాఖ జిల్లా చేనేత పనివారి సభలో అభ్యర్థన

విజయనగరం, ఏప్రిల్ 20— చేనేత పరిశ్రమకు కావలసిన నూలు, రంగులు, రసాయనిక పదార్థాలపై ఎక్సయిజుసుంకాలు, తదితరాలను రద్దు చేయవలసిందని విశాఖపట్టణం జిల్లా చేనేత పనివారు, జిల్లా సహకార చేనేత పనివారు కడపిన మంగళవారంనాడు తీర్మానించారు.

వారు ఇక్కడ సమావేశమై చేనేత పనివారికి, సహకార రంగానికి చెందని చేతి మగ్గాలను సహాయం చేసే సమితి ప్రత్యేక ఆర్థిక సహాయక సంస్థలు నేల కొల్పు వలసిందని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

ఈ సమావేశాన్ని కాసనసభ్యులు శ్రీ ప్రగడ కోటయ్య ప్రారంభించారు.

తాము పరిశ్రమతో పోటీపడకుండా చేనేత మగ్గాలపై ఆధారపడివున్న లక్షలాది పనివారికి సముచితమైన రక్షణ కలిగేటట్లుగా చేనేత విధానాన్ని రూపొందించవలసిందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఆర్. జగన్నాథరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

బావులను లోతు చేయడానికి లక్ష

మద్దిపాడు సమితి అభ్యర్థన

మద్దిపాడు, ఏప్రిల్ 20— మద్దిపాడు పంచాయతీ సమితి సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ ఎం. పున్నయ్య చౌదరి అధ్యక్షతన జరిగినది. బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎస్. శ్రీరామమూర్తి కార్యక్రమాలను వివరించారు.

గ్రామాలలో నీటి ఎద్దడి అధికం కావడం వల్ల నీటి వసతికి బావులను లోతు చేయడానికి జనమిధి నుంచి లక్ష రూపాయలను కలెక్టరును కోరుతూ తీర్మానించారు.

ఈ సంవత్సరం అన్నంగి. పల్లవరం, నందిపాడు, ఇనమనమెట్టూరు గ్రామాలలో గుక్కమ్మ నదికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల ద్వారా చిన్న నీటి వనరులను కల్పించడానికి కూడా వారు తీర్మానించారు.

శ్రీ మూర్తిరాజు పాదయాత్ర

మద్దిపాడు, ఏప్రిల్ 20— ఆంధ్రప్రదేశ్ బార్డర్ సేవక్ సమాజ్ సర్వోదయ మండలి అధ్యక్షులు, కాసనసభ్యులు శ్రీ చింతలపాటి వర్మప్రసాదమూర్తిరాజు నాయకత్వాన జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములుతో కలసి ఇటీవల మద్దిపాడు పంచాయతీ సమితిలో పేదగుండ్లపాడు గ్రామాన్ని సందర్శించారు, మహాత్మా గాంధి శతజయంతి సందర్భంగా పాదయాత్ర కార్యక్రమాన్ని అనుసరించి సమితి అధ్యక్షులు, సమితి ఉద్యోగులు, గ్రామ పెద్దలు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయవాడలోని ఆటో వర్క్‌షాపులు

ఆటోనగర్‌కు తరలింపు కార్యక్రమం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, ఏప్రిల్ 20 — ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి నేటి వరకు పట్టణంలో నడిచేస్తున్న సుమారు 20 మెకానికల్ వర్క్‌షాపులను ఆటోనగరికు తరలించడం జరిగిందని అసిస్టెంట్ ఎన్‌జినీర్ శ్రీ కె. సూర్యనారాయణ తెలియజేశారు.

ఈ నెలాఖరులోపుగా 20 షాపుల యజమానులు తరలివెళ్ళనున్నారని అన్నారు.

పట్టణంలో సుమారు అరువందల ఆటో వర్క్‌షాపులు కలవు. ఆటో నగరిలో ప్రస్తుతం 150 షెడ్డులను నిర్మిస్తున్నారు. పట్టణంనుంచి తరలించిన వర్క్‌షాపులకు అక్కడ స్థానం చూపుతారు.

పట్టణంనుంచి ఆటోనగర్‌కు తరలిపోవుటకు వర్క్‌షాపు యజమానులు ఉత్సాహం చూపుతున్నారు. ప్రథమ దశలో మూడు వందల వర్క్‌షాపులను ఇక్కడ నుంచి ఆటో నగరికు బదిలీ యిస్తారట.

మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ ప్రసాదరావు. మున్సిపల్ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. సాంబశివరావు నాలుగు, ఏడు పట్టణ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్.హెచ్.ఎన్. శాస్త్రి శ్రీ కె.ఎస్. ఎన్. రెడ్డి ప్రభృతులు యజమానులకు ఎట్టి అవరోధం కలుగజేయకుండా చూస్తున్నారు.

మోడేకుర్రులో పండిత సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, ఏప్రిల్ 20 — తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట తాలూకా మోడేకుర్రు సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ చేసిన రాష్ట్రపతి బహుమతి గ్రహీత బ్రహ్మశ్రీ కొల్లూరు సోమశేఖర శాస్త్రికి ప్రస్తుత ప్రిన్సిపాల్ శ్రీ రాణి నరసింహశాస్త్రి సన్మాన సంఘం అధ్యక్షులుగా పూర్వ, ప్రస్తుత విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా పీఠాధిపతి సన్మాన సభ జరిపారు.

సభకు శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి అధ్యక్షత వహించారు. సన్మాన సంఘం కార్యదర్శి శ్రీ రేపల్లి వీరభద్రశర్మ శ్రీ సోమశేఖరశాస్త్రికి వేయినూట పన్నెండు, నూతన వస్త్రాలను సమర్పించారు. శ్రీ చిత్రపూరి శ్రీరామశర్మ పద్యాలను సమర్పించారు.

ఉపాధ్యాయబృందం తరపున శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణశాస్త్రి, శ్రీ శ్రీపాద సోమేశ్వరశాస్త్రి, గ్రామస్థుల తరపున శ్రీ కొంపెల్ల విశ్వేశ్వరరావు, శ్రీ చుండూరి సీతారామమూర్తి, పూర్వ విద్యార్థుల తరపున సర్వశ్రీ పీసపాటి శ్రీ కృష్ణమూర్తి, మండలీక వెంకటరావు, కాళ్ళకూరి రాజారావరేండ్రుడు, పురాణ పండ సత్యనారాయణమూర్తి, కాశీభట్ల సుబ్రహ్మణ్యశర్మ, కుమారి కొంపెల్ల వీరభద్రం ప్రస్తుత విద్యార్థుల తరపున విద్యార్థి నాయకులు శ్రీ ఆకొండి విశ్వనాథం, శ్రీ అదిరాజు సుబ్రహ్మణ్యం, కుమారి చుండ్రలేఖ మొదలయినవారు శ్రీ శాస్త్రి ప్రతిభా పాండిత్యాలను ప్రస్తుతించారు.

నల్లగొండ జిల్లా సమాచారశాఖ ఉద్యోగుల సమావేశం

కోదాడు, ఏప్రిల్ 20—నల్లగొండ జిల్లా సమితిస్థాయి సమాచారశాఖ ఉద్యోగుల సమావేశం మొన్న శ్రీ నీహెచ్. కృష్ణారెడ్డి అధ్యక్షతన నల్లగొండలో జరిగినది.

తెలంగాణా జిల్లాలలోని సమాచార ఉద్యోగుల సమావేశాన్ని వచ్చే నెల రెండవ వారంలో ఏర్పాటుచేయడానికి, తిరిగి రాష్ట్ర స్థాయిసదస్సును జరిపి ఉద్యోగ స్థితిగతులను ప్రభుత్వానికి నివేదించడానికి నిర్ణయించారు.

రాష్ట్రసంఘం సమర్థవంతంగా లేదని తమ విచారాన్ని పత్రికా ముఖంగా వ్యక్తపరుస్తూ, సంఘం పునరుద్ధరణకు పూనుకోవలసిని ఏకగ్రీవంగా తీర్మానించారు.

తెలంగాణా సమస్యపై ప్రధాని ప్రతిపాదనలు

నెల్లూరు జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టి హర్షం

నెల్లూరు, ఏప్రిల్ 20— నెల్లూరు జిల్లా పరిషత్ కాంగ్రెసు పార్టి తెలంగాణా సమస్యపై ప్రధాని ప్రతిపాదనలకు హర్షం తెలిపింది.

ప్రధాని ప్రతిపాదనల వల్ల గతంలో జరిగిన తప్పిదాలను విస్మరించి ఇకముందు తెలంగాణా ప్రాంతానికి సమగ్ర వ్యాయం చేకూర్చడానికి ప్రయత్నాలు జరగాలని, దానికి ప్రజల తోడ్పాటు అవసరమని పార్టీ అభిప్రాయపడింది.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనపట్ల జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టి వారు తీవ్ర ఆందోళన వ్యక్తపరచారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం అత్మహత్యా సదృశమని వారు పేర్కొన్నారు. ఇట్టి వారిని కేంద్ర ప్రభుత్వంతోపాటే దేశంలోని ప్రజలందరికీ ఇవ్వజూపిన వారు సవరణం చేశారు.

కొన్ని విద్రోహ శక్తుల మాటలతో పెడత్రోవపట్టి ఆత్మహత్యా సదృశమైన ఈ ఉద్యమాన్ని కొనసాగించవలదని వారు తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఆందోళన విరమించి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో సహకరించవలసిందిగా వారు తెలంగాణా నాయకులకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర నాయకత్వంపై వారు విశ్వాసాన్ని ప్రకటించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డికి తమ సంపూర్ణ సహకారం ఇవ్వగలమని ప్రకటించారు.

నెల్లూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి సభకు అధ్యక్షత వహించి తీర్మానాన్ని ప్రతిపాదించారు. కాసనసభ్యులు శ్రీ ఆనం సంజీవరెడ్డి దానిని బలపరచారు.

జిల్లాలో దుర్భిక్షం

జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు, నీటికొరత గురించి ఆందోళన వ్యక్తపరుస్తూ సమావేశంలో ఒక తీర్మానం చేశారు. బావుల త్రవ్వకం, రతుతియడంవంటి కార్యక్రమాలను ప్రభుత్వం త్వరగా నిర్వహించాలని ఆ తీర్మానంలో కోరారు.

భూమిశిస్తు, ప్రభుత్వ బుణాలబకాయిలు నిర్బంధంగా వసూలు చేయరాదని, దుర్భిక్ష ప్రాంతాలలో శిస్తు రెమిషన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దుర్భిక్ష పరిస్థితులు ఇంకా విషమించకముందే కరవు నివారణ కార్యక్రమాలను ఇంకా వేగంగా పూర్తి చేయాలని వారు కోరారు

సోమశిల ప్రాజెక్టు

సోమశిల ప్రాజెక్టును చక్కని ప్రణాళికలో చేర్చినందుకు జిల్లాపరిషత్ కాంగ్రెసు పార్టి వారు తమ కృతజ్ఞత తెలిపారు. కావలి, గూడూరు, సెట్పాలు రెవిన్యూ డివిజన్‌లు మూడు పూర్తి ప్రయోజనాలను పొందే విధంగా సోమశిల ప్రాజెక్టును పెద్దఎత్తున నిర్మించాలని వారు కోరారు. మద్రాసు నగరానికి మంచినీటి సరఫరా చేయడానికి వీలుగా ప్రాజెక్టు నిర్మించి నిర్మాణ కృషిలో మద్రాసు ప్రభుత్వ సహకారం కూడా తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

కన్నాపురంలో సేవాసదనం వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, ఏప్రిల్ 21— కన్నాపురంలోని శ్రీమతి కానుమిల్లి వెంకట నరసమ్మ సర్వేసు హోం వద్ద వార్షికోత్సవం ఇటీవల జరిగినది.

సభకు శ్రీమతి వెంకట నరసమ్మ అధ్యక్షత వహించారు. సభను శ్రీమతి అల్లూరి సీతారాంపలక్ష్మి ప్రారంభించారు.

హోం సూపరింటెండెంటు కుమారి కృష్ణమలారెడ్డి వార్షిక నివేదికను చదివారు.

శ్రీమతి వెంకట నరసమ్మ దానశీలతను, గుణగణాలను హోం అభివృద్ధిని వక్తలు ప్రశంసించారు.

ఉపాధ్యాయుల సంఘం

కొయ్యలగూడెం, ఏప్రిల్ 20— పశ్చిమ ప్రాంతం పోలవరం తాలూకా ప్రాథమిక ఉపాధ్యాయ మహాసభ కాసనమండలి సభ్యులు శ్రీ పీఠంగారు రామకృష్ణయ్య అధ్యక్షతన మొన్న జరిగినది.

ఏళ్ళూరు పోలవరం సమితి ప్రెసిడెంటు శ్రీ చిత్తూరి విశ్వనాథరెడ్డి శ్రీ పిన్నా సుబ్బారావు శ్రీ ఎస్. ఎస్. భాస్కరరావు ఉపన్యసించారు.

సభకు కాసనసభ్యులు శ్రీ కొండమోదం రామిరెడ్డి ప్రారంభించారు.

సభకు పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం సమితుల సంఘాలవారు వార్షిక నివేదికలను చదివారు.

ఫెడరేషన్ జెనరల్ శ్రీ కె. ఎస్. వెంకట రత్నం, ఆర్థిక జెనరల్ శ్రీ కళారి నారాయణ కొలాత ఎగురవేశారు.

గ్రామోద్యోగుల సమ్మెపై శాసన సభ్యుని మద్దతు

కాకినాడ, ఏప్రిల్ 20— శాసన సభ్యులు శ్రీ వలవల రామకృష్ణ చౌదరి గ్రామోద్యోగుల సమ్మె సందర్భంగా ఈ కింది విధంగా ప్రకటించారు:

"న్యాయ సమ్మతము. సమంజసమయిన గ్రామోద్యోగుల కోర్కెలను ప్రభుత్వం పరిశీలించి వారికి తగున్యాయం చేకూర్చవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా జాప్యం జరగడంవలన లాభం లేదు. సమ్మెకారణంగా పన్నుల వసూళ్ళు కలిగిపోయాయి, ఒక్కతూర్పు గోదావరి జిల్లాలోనే సుమారు అయిదు వేల మంది సమ్మెలో పాల్గొన్నారు."

కూచిపూడి హరిజనులకు ఇండ్ల స్థలాలకు పట్టాల ప్రదానం

బందరు, ఏప్రిల్ 20— కృష్ణా జిల్లా మొవ్వ సమితికి చెందిన కూచిపూడిలో ఇటీవల 48మంది హరిజనులకు ఇండ్ల స్థలాల విస్తరం జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. శాస్త్రి పట్టాలను ప్రదానం చేశారు.

సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ కాశా వెంకటస్వామి అధ్యక్

పూరీ శంకరాచార్య గడ్డిబొమ్మ: తెనాలిలో దహనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఏప్రిల్ 20—భారత రాజ్యాంగం నిషేధించిన అంటరానితనాన్ని (పోత్సహిస్తూ పాత్రికలో జరిగిన హిందూ ధర్మ సమ్మేళనంలో ఉపన్యసించిన పూరీ శంకరాచార్యవట్ల ప్రభుత్వం తగిన చర్యను తీసికోవలెనని, పవిత్రమైన భారతీయ గీతాలాపన ప్రారంభసభలో అదే సభనుంచి నిష్క్రమించిన పూరీశంకరాచార్య చర్యను గర్హిస్తూ మొన్న ఇక్కడ డాక్టరు అంబేద్కర్ విగ్రహం తెనాలి ఏర్పాటు చేసిన తెనాలి తాలూకా హరిజన, గిరిజన క్రైస్తవుల మహాసభలో తీర్మానించారు.

శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య మునిసిపల్ ఆఫీసు భవనం వద్ద జరిగిన ఈ సభకు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపనేని వెంకటరావు అధ్యక్షత వహించారు. కార్యాచరణ సంయోజకులు శ్రీ చిన్నం సుబ్బారావు స్వాగతం పలికారు.

జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ సూతల పాటి జోసఫ్, శ్రీయుతులు అల్తోట రత్నకవి, ఆలపాటి ధర్మారావు, జె. సాల్మన్ రాజు, లోకం వెంకటేశ్వర్లు, కన్నెగంటి జగ్గయ్య, ధరణికోట రాజలింగేశ్వరరావు ప్రసంగిస్తూ, డాక్టరు అంబేద్కర్ భారత రాజ్యాంగ చట్ట నిర్మాతగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, అట్టడుగు ప్రజల ఆశాజ్యోతిగా చేసిన సేవలను, ప్రతిభను జోహార్లు అర్పించారు.

అంటరాని తనాన్ని సమర్థించి ఆనాడు కోట్లమంది హరిజనులను అవమానిస్తున్న పూరీ శంకరాచార్య ధోరణిని వక్తలందరు ఖండించారు.

అంతకుముందు బజారుసెంటర్ గాంధీ విగ్రహం వద్దనుంచి హరిజనులు, హరిజన క్రైస్తవులు ఊరేగింపు జరిపారు.

పూరీ శంకరాచార్య గడ్డిబొమ్మను తులపెట్టారు.

"అన్నపూర్ణ"

కేరళ వ్యవసాయశాఖచే కొత్త వరిపంగడం సృష్టి

తిరువేంద్రం, ఏప్రిల్ 20—పి టి బి.10 వరిపంగడాన్ని క్రైచింగ్ స్టేషన్—1 తో సంకరంచేసి కంకణ్ణా.28 అనే అధికోత్పత్తి వంగడాన్ని పాలక్కాడ్ జిల్లా పట్టాంచి వరి పరిశోధన కేంద్రం వారు రూపొందించారు.

ఈ సూతన అధిక దంపాయపు విత్తనాలకు "అన్నపూర్ణ" అని కేరళ వ్యవసాయ శాఖ నామకరణం చేసింది.

దేశీయ పరిశోధనలలో రూపొందించిన ఈ విత్తనం స్థానిక వేద్యానికి బాగా అనుకూలమైనదిగా కనుగొనడం జరిగిందని, అల్పవ్యవధి పంటవిత్తనాలలో అధిక రాబడినిచ్చే వంగడాలుగా దేశంలో సర్వత్రా ఆమోదింపబడిందని కేరళ వ్యవసాయ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఈ విత్తనం 90 రోజులలో పంటకు వస్తుంది. హెక్టారుకు 45 వందల కిలోల దిగుబడి వుంటుంది.

ప్రభుత్వ క్షేత్రాలలో 90 టన్నుల "అన్నపూర్ణ" విత్తనాలను పండించి రైతులకు కేరళలో పంచిపెట్టారు

మెరక ప్రాంతాలలో శిస్తుల మాఫీ

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఏప్రిల్ 20 — నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.

వర్షాభావం వల్ల జిల్లాలో రైతాంగం పంటలులేక సతమతమవుతున్నారని పంటలు లేని ఈ కష్ట పరిస్థితులలో లెవీని రద్దు చేయవలెనని, వాన్—డెల్లా గ్రామాలకు శిస్తును మాఫీ చేయవలెనని, మంచినీటి సరఫరా పథకాలను తక్షణమే ప్రారంభించవలెనని ట్రాక్టరు, ఆయిల్ ఇంజను, మోటర్లపై రైతులు తెచ్చుకొన్న ఋణాలకు వాయిదా ఇవ్వవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ నిరసన సభలో తీర్మానించారు.

హరిజన, గిరిజన, ఇతర వెనుకబడిన వర్గాలు వారి జనాభాకు ఎక్కువ శిక్షా పత్రులను చూపుతూ, శాసనసభకు లేక పరిషత్తుకు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్‌ను, జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ వి. చంద్రమౌళిని, వారికి తోడ్పడుతున్న ఇతర అధికారులను, నెల్లూరుజిల్లా హరిజన, గిరిజన, ఇతర వెనుకబడిన వర్గాల తరపున, జిల్లాకాంగ్రెస్ సంఘం తరపున అభినందిస్తూ కూడా వీరు తీర్మానించారు.

జిల్లా కాంగ్రెస్ సభకు అధ్యక్షులు శ్రీ కడుగంటి వెంకట సుబ్బయ్య వ్యాఖ్యాత్యోద్యమంలో పాల్గొని, అనేక సార్లు జైలుకు వెళ్ళడమేకాక, ఆయన కుటుంబం యావత్తు దేశ స్వాతంత్ర్యంలో పాల్గొని, దేశానికి ఎనలేని సేవచేశారు. కనుక వారిని నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సంఘం వారు సమర్పించిన మూడు పత్రాలతో శ్రీ తిక్కవరపు రామిరెడ్డి బహూకరిస్తూ సన్మానించారు.

తెలంగాణా ప్రజల వెనుకబడినతనాన్ని పోగొట్టడానికి భారత ప్రధానిచేసిన సూచన అమోఘమైనదనీ, తెలంగాణా ప్రజల అభివృద్ధి కనవరమైన యావత్తు రక్షణను సత్వరంగా వారికి అందచేయవలెననే సూచనకు సమర్థనీయ తీర్మానించారు.

అస్పృశ్యతను సమర్థిస్తూ జగద్గురు పూరీ శంకరాచార్యులు వెలిబుచ్చినఅభిప్రాయాన్ని ఈ సభవారు తీవ్రంగా ఖండిస్తూ, ఇదిదేశ విధ్వంసకరమని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రతిష్టకు గొడ్డలిపెట్టవుతుందని భావిస్తూ, భారతదేశ సమైక్యత దృష్ట్యా అస్పృశ్యత నివారణకు అవసరమైన ప్రచారం, చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వాన్ని వీరు కోరారు.

జంటనగరాలలోని పాల ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19 — ఇక్కడి పాల సరఫరా పథకం ఉద్యోగులు తమ సంఘం అధ్యక్షులుగా డాక్టర్ ఎ. శేషరి కుమార్‌ను ఎన్నుకొన్నారు.

శ్రీ వి రంగారెడ్డి ఉపాధ్యక్షులుగా, సిహెచ్. హనుమంతరావు కార్యదర్శిగా, శ్రీ నరేందర్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా, శ్రీ ఎమ్. సాంబయ్య కోశాధికారిగా ఎన్నికయారు.

తమపేరిట ఫిర్యాదు ఎవరైనా చెందకుండా కాపాడే నిమిత్తం దక్షిణ ఇండియాలోని సినీ నటులవలె తాము కూడా రాజకీయంలో పాల్గొనాలని సింహళ చలనచిత్ర కళాకారులు నిర్ణయించారు.

ఉజ్బెకిస్తాన్ ప్రధాని కుర్బనోవ్ (ఎడమచివర) లో ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధి చర్చలు జరుపుతున్నప్పటి దృశ్యం

కృష్ణాజిల్లాలో పన్నెండు గొట్టపు బావుల నిర్మాణం

మెట్ట ప్రాంతాలలో నీటికొరత నివారణ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఏప్రిల్ 20—

కృష్ణాజిల్లాలో పన్నెండు ప్రయోగాత్మకపు గొట్టపు బావులనిర్మాణం పూర్తి అయింది. ఇంకా ఏడు బావులు త్రవ్వుతున్నారు. మెట్ట, మాగాణి ప్రాంతాలలో భూగర్భ జలనిధుల అన్వేషణకు ఈ బావుల నిర్మాణం జరుగుతోంది.

ఏలూరు గ్రౌండ్ వాటర్ డివిజన్ వారు తలపెట్టిన ఈ ప్రయోగాత్మక గొట్టపుబావుల త్రవ్వకం కార్యక్రమాలను ఇటీవలఇక్కడి జిల్లా అభివృద్ధి మండలి చర్చించింది. నాటి సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్ కాత్రు అధ్యక్షత వహించారు.

కంచికచర్ల సమితిలో కృష్ణానది తీరం పొడవున త్రవ్విన బోరింగ్ పంపులు, గొట్టపు బావులు వట్టిపోవడానికిగల కారణాలను భూగర్భ శాస్త్రజ్ఞులు పరిశీలిస్తారు.

పెదపాడుపూడిలో ప్రయోగాత్మకంగా త్రవ్విన గొట్టపుబావిని పరీక్షావసర బావిగా మార్చారు.

విద్యుత్ మోటార్లు తిన్నగా పనిచేసే సామర్థ్యంతో పనిచేయడానికి ఈ ప్రాంతంలో ఓటేజిని పెంచుకోవాలి.

దీర్ఘకాలంగా వర్షాభావం కొనసాగినందువల్ల భూగర్భ జలనిధులుకూడా దెబ్బతిన్నాయని భావించడం జరిగింది.

ఈ సమావేశానికి కృష్ణాసెంట్రల్ ఈస్ట్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గ్రౌండ్ వాటర్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, భూగర్భ శాస్త్రవేత్తలు, అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఇంజనీర్ హాజరైనారు.

జగ్గయ్యపేట: కృష్ణాజిలా నందిగామ తాలూకా నవాబుపేటలోని విముక్త జాతులకు చెందిన 22 కుటుంబాలకు గృహనిర్మాణానికి ఇటీవల జిల్లా కలెక్టర్ అప్పీసరు ఒక్కొక్క కుటుంబానికి వందరూపాయలు ఇచ్చి తతిమ్మా నాలుగువందల రూపాయిలను వాటిపేర్లతో పోస్టాఫీసులో పేవింగ్ ఎకౌంటు పెట్టారు.

రాజ్యాంగ సవరణలకు ఆందోళన

సంగారెడ్డి తెలంగాణా ఉద్యోగుల సభ తీర్మానం

సంగారెడ్డి, ఏప్రిల్ 20 — రాజ్యాంగ సవరణలకు తెలంగాణా ఎన్. జి. టి. ల సంఘం పాటుపడాలని శ్రీ ఆశోకరావు తెలంగాణా ఉద్యోగులకు ఉద్బోధించారు.

ఇటీవల ఇక్కడ ముటీక్ ప్రభుత్వ మందిర్‌లో రెండువేల మందికిపైగా హాజరయిన ఈ సమావేశానికి మెదక్ జిల్లా ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ కె. సదానందరావు మాట్లాడుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలనీ, అందువలన ఏర్పడే పరిణామాలకు త్యాగాలు చేయడానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు.

శ్రీ చంద్రప్రభాకర్ అధ్యక్షతలో తెలంగాణా ఉద్యోగుల సంయుక్త సమితి సాధారణ సమావేశం జరిగింది. శ్రీయుతులు కె. ఆర్. దేశపాండే, చన్నయ్యగౌడ్, లక్ష్మయ్య, ఎం. ఎ. శర్మ, రామమోహనరావు, యాకూబ్ అలీ, సోంతీ, అలీమోసా ఎన్. ఇమాముద్దీన్ ప్రసంగించారు.

తొలుత శ్రీ కె. వీరమలుగౌడ్ ఒక నివేదిక సమర్పించారు. ఇటీవల జరిగిన సమ్మెమెదక్ జిల్లాలోని అన్ని తాలూకాలు విజయవంతం చేశాయని పేర్కొన్నారు.

నాన్‌ముల్కీ ఉద్యోగులు కూడా సమ్మె చేశారని చెప్పారు.

శ్రీ జనార్దన్ రెడ్డి తీర్మానాన్ని ప్రతిపాదించారు.

వుండి గ్రామంలో కొట్లాట

నలుగురికి గాయాలు

భీమవరం, ఏప్రిల్ 20— ఇక్కడకు అయిదుమైళ్ళ దూరాన వున్న వుండి గ్రామంలో ఒక స్థలాన్ని గురించి రెండు వర్గాల మధ్య వున్న తగవుల ఫలితంగా నిన్న కొట్టుకోగా ముదునూరి వెంకట్రామరాజు, ఆయన కుమారులు నరసింహమూర్తి రాజు, సుబ్బరాజు గంగరాజు, నడింపల్లి వెంకట్రామరాజుకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తీసుకు వచ్చారు.

వీరిలో సుబ్బరాజు పరిస్థితి చాలా ప్రమాదకరంగా వున్నదని అందరికీ వెంటనే తగు చికిత్స చేయ. చే నిమిత్తం నిన్న ఉదయం ఏలూరు ఆసుపత్రికి పంపారని తెలుస్తున్నది.

స్థానిక జ్యూడిషియల్ మేజస్ట్రేటు శ్రీ కె. ఎల్. నరసయ్య కొందరి వద్ద ప్రదమ వాఙ్మూలాలు రికార్డు చేశారు.

కళాశాల చతుర్థ వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, ఏప్రిల్ 20— స్థానిక ఎస్ డి జి.ఎస్ కాలేజి చతుర్థ వార్షికోత్సవం కళాశాల పాలకవర్గం ప్రెసిడెంటు శ్రీ దాసా గోవిందయ్యశ్రేష్ఠి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

కాలేజి మేనేజింగ్ కమిటీ కార్యదర్శి కరస్పాండెంట్ శ్రీ కట్టా లక్ష్మీ నారాయణయ్య వివేదికను సమర్పిస్తూ, కొద్ది కాలంలో నే కళాశాల అన్ని కోర్సులతోను పురోగమిస్తున్నదని, విద్యార్థుల సంఖ్య పెరిగినదని అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షులు, కళాశాల పాలకవర్గం సభ్యులు శ్రీ ఎం. వి. వి. తరం స్వాగతం ఎలికారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె సుబ్రహ్మణ్యం వార్షిక వివేదికను సమర్పించారు.

ప్రధాన అతిథి, జిల్లాకలెక్టరు శ్రీ డి. అరోరా కళాశాల విద్యార్థులు తమ విద్యాభ్యాసానంతరం గ్రామాలకు వెళ్ళి అజ్ఞానతిమిరంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామీణ యువజనులను విద్యావంతులనుకావించవలెనన్నారు.

శ్రీమతి అరోరా బహుమతి ప్రదానం చేసిన పిదప విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ చిన్నఅన్నయ్య వందన సమర్పణం చేశారు.

జగ్గయ్యపేటలో చలివేంద్రం

జగ్గయ్యపేట, ఏప్రిల్ 20 — ఇటీవల ఇక్కడి ఎన్. టి. రామారావు అభిమాన సంఘం వారు బస్‌స్టాండువద్ద ప్రజల సౌకర్యార్థం మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు.

శ్రీ గుమ్మడిపు వెంకటేశ్వర్లు శ్రీ వెంకటేశ్వరరావీనువద్ద ఎన్. టి. ఆర్. అభిమాన సంఘం కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు. పథకు సర్పంచ్ శ్రీ పామినేని విశ్వనాథం అధ్యక్షత వహించారు. శ్రీ చింతం రెడ్డి వెంకటరెడ్డి, శ్రీ కొంకిమళ్ళ బుచ్చి రామయ్య ప్రసంగించారు.

నంద్యాలలో పన్నుల వసూలు

నంద్యాల, ఏప్రిల్ 20—స్థానిక మునిసిపల్ కార్యదర్శి శ్రీ వై. వి. రమణారెడ్డి, మేనేజర్ శ్రీ ఆర్. కె. నరసింహులు రెవిన్యూ సిబ్బంది సహకారంతో 1968—69 పన్నులను నూటికి నూరుపాళ్ళు వసూలు చేశారు.

గత నాలుగు సంవత్సరాలనుంచి ఈ మునిసిపాలిటీలో పన్నులను నూరుశాతం వసూలు చేస్తున్నారు.

హిందూపురంలో శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హిందూపురం, ఏప్రిల్ 20 — స్థానిక లలిత కళాసమితి అధ్యక్షుడు మొన్న ఏర్పాటుచేసిన సన్మానసభలో శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మను రాష్ట్ర ఆస్థాన కవిగా నియమించవలెనని సూచించారు.

అన్నమాచార్యుని కొన్ని కీర్తనలను శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గానం చేసి అన్నమాచార్యుని కీర్తిని 103 కీర్తనల ద్వారా భగవదర్పితం చేశారని, శ్రీ శేషయ్య, త్యాగయ్యవలె తమ జీవితాన్ని సంగీత మాధుర్యం చేత భగవదర్పితం చేసి అన్నమాచార్యులవారు తమ కీర్తనల ద్వారా రంజింప చేశారని అన్నారు.

సభాధ్యక్షులు, కళాశాల పాలకవర్గం అధ్యక్షులు శ్రీ దాసా గోవిందయ్యశ్రేష్ఠి సమితి పరంగా శ్రీ శర్మను సన్మానించారు.

నేతాజీ పురపాలకోన్నత పాఠశాల, స్థానిక కళాశాల తెలుగు విద్యార్థులు, ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థులు, విడివిడిగా సభలను జరిపి శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మను సన్మానించారు.

క్రీడాభిరామం

ఆసియా పోటీలలో హాకీ ఆటకు స్థానం

ఒలింపిక్ క్రీడాకారుడు బల్బీర్‌సింగ్ సూచన

చండీగఢ్, ఏప్రిల్ 20—

బ్యాంకాక్‌లో జరిగే ఆసియా ఆటల పోటీలలో హాకీని ప్రవేశపెట్టాలని ప్రఖ్యాత ఒలింపిక్ భారతీయ హాకీ క్రీడాకారుడు శ్రీ బల్బీర్‌సింగ్ సూచించారు.

1928 ఒలింపిక్ పోటీలలో హాకీని ప్రవేశపెట్టిన నాటినుంచి ఈ నాటివరకు ఆసియాకే ప్రపంచ ఛాంపియన్‌షిప్ దక్కుతున్నది కనుక 1970 లో బ్యాంకాక్‌లో జరిగే ఆసియా ఆటల పోటీలలో హాకీని కూడా చేర్చుతగునని ప్రఖ్యాత హాకీ ఆటగాడు శ్రీ బల్బీర్‌సింగ్ విన్నవించారు.

1966లో మెల్బోర్న్ ఒలింపిక్ పోటీలలో హాకీలో ఇండియా గెలిచింది. ఆ జట్టుకు శ్రీ బల్బీర్ నాయకత్వం వహించారు.

వచ్చే ఆసియా పోటీలు నిర్వహించడానికి ఇండియా ముందుకు రావాలని కూడా ఆయన సూచించారు.

200 మీటర్ల ఈత పోటీలో రష్యాచే ప్రపంచ రికార్డు స్థాపన

బెర్లిన్ ఏప్రిల్ 20—సోవియట్ యూనియన్‌కు చెందిన నికొలాయ్ పాన్‌కిన్ రెండు వందల మీటర్ల దూరాన్ని రెండు నిమిషాల 25.4 సెకండ్ల కాలంలో అధిగమించి (ప్రపంచ రికార్డును సృష్టించినట్లు తూర్పు బెర్లిన్ అధికార వార్తా సంస్థ పేర్కొన్నది.

తూర్పు జర్మన్ రవ్వన ఈత పోటీలలో పాన్‌కిన్ పాల్గొన్నాడు.

ఆసియా యువజన ఫుట్‌బాల్ ఉత్సవాలు

లావోస్‌పై ఇజ్రాయెల్ గెలుపు

బాంకాక్, ఏప్రిల్ 20— ఇక్కడ నేషనల్ స్టేడియంలో నిన్న రాత్రి ఇజ్రాయెల్, లావోసల మధ్య జరిగిన రెండవ ఆసియా యువజన ఫుట్‌బాల్ ఉత్సవంలో ఇజ్రాయెల్ జట్టు లావోసను ఓడించింది.

ఇజ్రాయెల్ ఒక గోలు చేయగా లావోస్ ఏమీ చేయలేదు.

ఇజ్రాయెల్ తన గోలును ఆట ప్రథమార్థం ప్రారంభమైన 11 వ నిముషంలో చేసింది.

మాస్కోలో చతురంగపు పోటీ

ఆట మధ్యలో డ్రా చేయడానికి క్రీడాకారుల రాజీ

మాస్కో, ఏప్రిల్ 20— అంతర్రాష్ట్ర చదరంగం విజేత ట్రిగాన్ పెట్రోసిన్ అతనిపై పలాలు చేసిన బోరిస్ స్పాస్కీలు తమ మూడవ ఆటను నిన్న ప్రారంభించకుండానే డ్రా చేయడానికి అంగీకరించారు.

ఆట 43 వ ఎత్తుగడలో అప్పటికి పెట్రోసిన్ (నల్లరంగు) ఎత్తుగడ వేయవలసిన సమయంలో డ్రా అయింది.

స్పాస్కీ (తెల్లరంగు) తనంతట తానే డ్రా చేదామని అన్నాడు.

నిర్ణాయక ఆట సోమవారం ప్రారంభమవుతుంది.

కొచ్చిన్‌లో నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ పోటీలు

పూనాపై కలకత్తా విజయం

కొచ్చిన్, ఏప్రిల్ 20—ఇక్కడ జరుగుతున్న నెహ్రూ స్మారక ఫుట్‌బాల్ పోటీలో నిన్న, కలకత్తాకు చెందిన బెంగాల్-నాగపూర్ రైల్వే జట్టు పూనాకు చెందిన దక్షిణ ఇండియా స్పోర్ట్స్ క్లబ్‌ను ఓడించి రెండవ రౌండ్‌లో కి ప్రవేశించి వచ్చింది.

కలకత్తా జట్టు నాలుగు గోల్సు చేయగా పూనా జట్టు ఏమీ చేయలేదు.

కోల్హాపూర్ టస్సీ పోటీలో సాదిక్‌పై మారుతి గెలుపు

కోల్హాపూర్ ఏప్రిల్ 20 — ఇక్కడ సాయి కాంబాగ్ మైదానంలో నిన్న జరిగిన కుస్తీ పోటీలలో వాదిక్ సంజాలిని మారుతి బాజీ ఓడించాడు.

భారతీయ రీతిలో సాగిన ఈ పోటీ గంటపేపు జరిగింది.

ఇంగ్లండ్ పర్యటకు న్యూజిలెండ్ జట్టు ప్రకటన

క్రైస్ట్‌చర్చ్, ఏప్రిల్ 20—జూన్ నుంచి ప్రారంభం కాబోయే ఇంగ్లండు పర్యటనకు న్యూజిలెండ్ తన జట్టును ప్రకటించింది. ఇందులో 16 మంది వున్నారు. ఇందులో అయిదుగురు ఫాస్ట్, బౌలర్లు మీడియం ఫాస్ట్, బౌలర్లు ఆఫ్ స్పిన్ బౌలర్ లో యిద్దరు వున్నారు.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

"సెక్రటరీ - విజేత" వంటి నవలలు "ఐ లవ్యూ" వంటి కథలతో ఆంధ్ర పాఠకలోకాన్ని అశేషంగా అలరించి మురిపించిన ఆంధ్రుల అభిమాన రచయిత్రి-

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి

లేఖిని నుంచి వెలువడ్డ

'జీవన తరంగాలు'

నవలను త్వరలో ధారావాహికంగా ప్రచురిస్తున్నామని తెలియచేయడానికి సంతోషిస్తున్నాము.

ఎడిటర్,
ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక
విజయవాడ - 2

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao